


# విశ్వంవాయిస్

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 338 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | శనివారం | 27 జూలై 2024 | పేజీలు : 12 | వెల : 2/-




## కార్గిల్ యుద్ధ సమయంలో ఓ సామాన్యుడిలా సైనికుల మధ్య ఉన్నా

- 25వ కార్గిల్ విజయ్ దివస్
- ద్రాస్ సెక్టార్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- నాడు సైనికుల ప్రాణత్యాగాలు తన మదిలో నిలిచిపోయాయని వెల్లడి

**లద్దాఖ్:** నేడు 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ లదఖ్ లోని ద్రాస్ సెక్టార్ లో నిర్వ హించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్గిల్ అమరవీరులకు ఘ నంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## రాష్ట్రానికి ఉన్న అప్పు మొత్తం 7.48 లక్షల కోట్లు మాత్రమే

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ నేడు తాడేపల్లిలో ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. చంద్రబాబు అంటేనే వంచన, తప్పుడు ప్రచారం అని అభివర్ణించారు. అందుకే ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంటున్నారని ధ్వజమెత్తారు. సాధారణ మిగతా 2లో..

# ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**

ఏపీ సీఎం చంద్రబాబు నేడు అసెంబ్లీలో ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్వేతపత్రంలోని అం శాలను ఆయన సభకు వివరించారు. నాడు విభజన సమయంలో ఏపీకి పన్నుల రూపేణా అందిన ఆదాయం 46 శాతం అని వెల్లడించారు. అదే సమయంలో 58 శాతం జనాభా ఉంది. అక్కడ్నించే సమ స్యలు ప్రారంభం అయ్యాయని, ఆస్తులు హైదరా బాదులో ఉండి పోయాయని వివ రించారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లోని అంశాలు ఇప్పటికీ పరిష్కారం చేసుకో లేకపో యామని చంద్రబాబు చెప్పారు. "రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. పట్టణ ప్రాం తాలు తక్కువగా ఉండడం వల్ల ఆదా యం తక్కువ. సేవల రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళితే, ఏపీకి వ్యవసాయం వచ్చింది. ఏ ప్రభుత్వానికైనా వ్యవసాయ రంగంలో ఆదాయం 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తలసరి ఆదాయం రూ.95 వేలుగా మిగతా 2లో..



### ప్రధాని మోదీ హెచ్చరికతో..

## సరిహద్దులో అదనపు బలగాలను మోహరిస్తున్న పాకిస్థాన్

- మీ దుర్మార్గపు కుట్రలు తిప్పికొడతాం.. కార్గిల్ నుంచి పాక్‌కు మోదీ హెచ్చరిక
- 23వ పదాతిదళ డివిజన్‌లో అదనపు బలగాలతో భద్రత
- పీవోకేలోని సీనియర్ అధికారులతో మాట్లాడిన పాక్ ఆర్మీ చీఫ్

**లద్దాఖ్:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఉగ్రవాదంపై దాయాది దేశానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన మోదీ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా 'ఉగ్రవాద పోషకులు' అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన స్ట్రాంగ్ వార్నింగ్‌కు దాయాది దేశం పాకిస్థాన్‌ను ఉలిక్కి పడింది. ఆ దేశవ్యాప్తంగా కలవరం కనిపించింది. మిగతా 2లో..




## రైతాంగాన్ని ఆదుకోండి

### ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన షర్మిల

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వారిని ఆదుకోవాలని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ముఖ్యంగా, కోస్తా జిల్లాల్లో వర్షాలు, వరదలతో రైతులు అతలాకుతలం అయ్యారని తెలిపారు. కాలం చెల్లిన, అస్తవ్యస్తంగా మిగతా 2లో..



### జగన్ ను పాబ్లో ఎస్కొబార్ తో

## పోల్చిన సీఎం చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** ఏపీ అసెంబ్లీలో శుక్రవారం శ్వేత పత్రం విడుదల చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం జగన్ ను కొలంబియా దివంగత మాఫియా కింగ్ పాబ్లో ఎస్కొబార్ గవేరియాతో పోల్చారు. తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో జగన్ వంటి నేతను మిగతా 2లో..



## 'రెడ్ బుక్ ఇంకా తెరవనేలేదు' జగన్ పై లోకేష్ సెటైర్లు!

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** అవును.. ఇప్పుడు రెడ్ బుక్ అనేది ఏపీలో అత్యంత చర్చనీయాంశం గా మారిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో "రెడ్ బుక్" అనే అంశం తీవ్ర చర్చనీయాంశం అవుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని.. భయానక వాతావరణం నెలకొందని.. అందుకు కారణం లోకేష్ రెడ్ బుక్ అని జగన్ ఏపీ నుంచి ఢిల్లీ వరకూ చెబుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లోకేష్ స్పందించారు. ఇంకా రెడ్ బుక్ తెరవనేలేదని అన్నారు! అవును.. ఇప్పుడు రెడ్ బుక్ అనేది ఏపీలో అత్యంత చర్చనీయాంశం గా మారిన సంగతి



తెలిసిందే. రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, హత్యలు, ఘోరాలు, దారుణాలకు అదే కారణం అని జగన్ చెబుతున్నారు. ఈ సమయంలో తాజాగా అసెంబ్లీ లాబీల్లో ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ సందర్భంగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ పై సెటైర్లు వేశారు. జగన్ అసెంబ్లీకి వస్తే వాస్తవాలు చెబుతామని అన్నారు. రెడ్ బుక్ పై జగన్ చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై స్పందించిన నారా లోకేష్... గత ఐదేళ్ల కాలంలో రెండే ప్రెస్ మీట్లు పెట్టిన జగన్.. 11 సీట్లు వచ్చేసరికి వరుస ప్రెస్ మీట్లు పెడుతున్నారని అన్నారు. ఇక మిగతా 2లో..

## మంత్రుల పేషీల్లో ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ లు..!!

### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేసారు. మంత్రుల పేషీల్లో సిబ్బంది నియా మకానికి సంబంధించిన ప్రతిపాదనకు మిగతా 2లో..

### చంద్రబాబు కాంగ్రెస్ బంధం పై

## జగన్ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** ఏపీలో అధికారంలో టీడీపీ బీజేపీ జనసేన ఉన్నాయి. ఇవన్నీ ఎన్డీయే కూటమి భాగస్వాములు. మరో వైపు జాతీయ స్థాయిలో చూస్తే కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు అన్నీ ఇండియా కూటమిలో భాగస్వాములు. ఆ విధంగా చూస్తే కాంగ్రెస్ కి టీడీపీ బద్ధ రాజకీయ వ్యతిరేకిగా ఉండాల్సి ఉంది. అదే రాజకీయ లెక్క కూడా. కానీ వైసీపీ అధినేత జగన్ మాత్రం కాంగ్రెస్ తో చంద్రబాబు కాంట్రాక్ట్ మెయింటెయిన్ చేస్తున్నారు అని సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణా కాంగ్రెస్



సీఎం రేవంత్ రెడ్డి ద్వారా కాంగ్రెస్ పెద్దలతో బాబు రిలేషన్స్ ని కొనసాగిస్తున్నారు అని ఆరోపించారు. అంతే కాదు రాహుల్ గాంధీ మీద సైతం పరోక్షంగా కామెంట్స్ చేశారు. మణిపూర్ లో అల్లర్లు జరిగితే దాని మీద మాట్లాడే వారు ఏపీలో రాజకీయ దమనకాండ మీద ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. తమను అనుకూలంగా ఉన్న వారి రాష్ట్రాలలో ఏమి జరిగిన పట్టించుకోరా అని ప్రశ్నించారు. అసలు చంద్రబాబుకి కాంగ్రెస్ కి ఉన్న బంధం ఏమిటి అన్నది కూడా తెలియాలని ఆయన అన్నారు. ఈ విషయాలు అన్నీ మిగతా 2లో..

### రాహుల్ గాంధీకి కొత్త బంగ్లాను

## ఆఫర్ చేసిన లోక్ సభ హౌస్ కమిటీ



**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ ఇంటికి సంబంధించి రాహుల్ గాంధీ నుంచి సమాధానం రావాల్సి ఉంది రాహుల్ గాంధీ టైప్ 8 బంగ్లాకు అర్హులు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం కొత్త నివాసాన్ని కేటాయించనుంది. సునేహ్రి బాగ్ రోడ్డులోని బంగ్లా నెంబర్ 5ను హౌస్ కమిటీ ఆయనకు ఆఫర్ చేసినట్లుగా సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రియాంక గాంధీ ఈ భవనాన్ని చూసేందుకు వచ్చారు. దీంతో ఆయనకు ఈ భవనం కేటాయించనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ ఇంటికి మిగతా 2లో..

## అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయిన బాలయ్య



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిందూపురం నుంచి పోటీ చేసిన బాలకృష్ణ బంపర్ మెజార్టీతో విజయం సాధించారు. హిందూపురం నియోజకవర్గం టీడీపీకి కంచుకోట వంటిది. ముఖ్యంగా నందమూరి కుటుంబానికి అచ్చొచ్చిన నియోజకవర్గం. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, ఆయన తనయుడు హరికృష్ణ ఇక్కడ నుంచే ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. వీరి తరువాత బాలకృష్ణ 2014, 2019,2024 వరుస ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈసారి పార్టీ కూడా అధికారంలోకి రావడంతో బాలకృష్ణకు మంత్రి పదవి ఖాయమని అనుకున్నారంతా. అయితే సామాజిక మిగతా 2లో..

### వాసుదేవరెడ్డిపై

## సీఐడీ కీలక నిర్ణయం..!!

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** ఏపీలో సీఐడీ మద్యం కుంభకోణం పై విచారణ చేస్తోంది. గత అయిదేళ్ల కాలంలో చోటు చేసుకున్న మద్యం అమ్మకాలు..ఆరోపణల పైన ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ముందే వాసుదేవరెడ్డి విచారణ మొదలైంది. అయితే, ఆయన ప్రస్తుతం పరారీలో ఉన్నారు. మద్యం కుంభకోణంలో ఆయన కేంద్రంగా వ్యవహారం మొత్తం సాగిందని సీఐడీ భావిస్తోంది. దీంతో...వాసుదేవరెడ్డి పైన సీఐడీ కీలక నిర్ణయం తీసుకుంది. మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నఏపీ స్టేట్ బెవరేజెస్ మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ఓ సామాన్యుడిలా సైనికుల మధ్య ఉన్నా

ఆయన ప్రసంగిస్తూ... నాడు కార్గిల్ యుద్ధ స మయంలో ఓ సామాన్యుడిలా సైనికుల మధ్య ఉన్నానని వెల్లడించారు. దేశం కోసం సైనికులు చేసిన వీరోచిత పోరాటం తన మదిలో నిలిచి పో యిందని అన్నారు. "లడఖ్ కార్గిల్ యుద్ధానికి సాక్షిగా నిలు స్తుంది అమరవీరుల త్యాగాలకు గుర్తుగా జులై 26వ తేదీని కార్గిల్ విజయ్ దివస్ గా జరుపుకుంటున్నాం. దేశం కోసం సైనికులు చేసిన త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయి. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. వీర సైనికుల త్యాగాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. కార్గిల్ విజయం ఏ ప్రభు త్వానిదీ కాదు... ఏ ఒక్క దళానికో చెందినది కాదు... కార్గిల్ విజయం దేశానిది. జమ్మూ కశ్మీర్ ఇప్పుడు ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. కశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్ కోసం ఎదురుచూస్తున్నారు. మౌలిక వసతులు, పర్యాటక రంగం వేగంగా పుంజుకుంటున్నాయి. కశ్మీర్ లో దశాబ్దాల తర్వాత సినిమా హాళ్లు తెరుచుకున్నాయి. అటు, పాకిస్థాన్ గత అనుభవాల నుంచి ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు. శాంతి కోసం భారత్ ప్రయత్నిస్తే... పాకిస్థాన్ తన నిజస్వరూపం బయటపెట్టుకుంది. అయితే ధర్మం ముందు అధర్మం, ఉగ్రవాదం రెండూ ఓడిపోయాయి. పాకిస్థాన్ తన దుస్సాహసానికి తగిన మూల్యం చెల్లించుకుంది" అని వివరించారు.

## 7.48 లక్షల కోట్లు మాత్రమే

బడ్జెట్ అయితే... ఎన్నికల సమ యంలో ఇచ్చిన మోసపూరిత హామీలన్నింటిని చూపిం చాల్సి వస్తుందని, అందుకే 7 నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని జగన్ ఆరోపించారు. చంద్రబాబు గోబెల్స్ సిద్ధాంతాన్నే నమ్ముకున్నారని, చంద్రబాబు చెప్పిందే ఎల్లోమీడియాకు వేదం అని, చంద్రబాబు ఏం చెబితే అదే ఎల్లో మీడియా రాస్తుందని విమర్శించారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని నమ్మిస్తారని, ఆ తర్వాత తమ అజెండా అమలు చేస్తారని వ్యాఖ్యానించారు. "ఇటీవలే మనందరికీ మొదటి స్టోరీ పరిచయం చేశారు. అదేంటంటే... రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయిపోయిన పరిస్థితిలో ఉంది అనేదే ఆ స్టోరీ. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందువల్లే తాను రెగ్యులర్ బడ్జెట్ ప్రవేశపెట్టలేకపోతున్నాడట. రాష్ట్రం నిజంగానే ఆర్థికంగా ధ్వంసం అయిపోయిందా అనే వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. మీడియా కూడా బాధ్యతగా వ్యవహరించి, వాస్తవాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి. రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయిపోయిందనే వాదనను చంద్రబాబు మీడియా సమావేశాల్లోనూ, గవర్నర్ ప్రసంగంలోనూ తీసుకొచ్చాడు. ఎన్నికల దగ్గర నుంచి చంద్రబాబు, ఆయన మీడియా ఊదరగొడుతున్నది ఏంటంటే... రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందట. ఓవైపు రూ.14 లక్షల కోట్లు అప్పు ఉందని చెబుతూనే, మరోవైపు సూపర్-6 పథకాలు అన్నారు, సూపర్-7, సూపర్-10 అన్నారు. దేనికదే ప్రత్యేకంగా ప్రచారం చేసుకుంటూ వచ్చారు. చివరికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాడు. ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలందర అడుగుతున్నారు. దాంతో, ఎన్నికల్లో తాను చెప్పిన రూ.14 లక్షల కోట్ల అప్పు అంశాన్ని గట్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం వచ్చింది. అందుకే మళ్లీ గోబెల్స్ ప్రచారం మొదలుపెట్టాడు. కానీ వాస్తవం చెప్పాలంటే... అక్కడ రూ.14 లక్షల కోట్ల అప్పు నిజంగానే ఉందా? ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత లేనిది ఉన్నట్టు ఎలా చెప్పగలడు? బడ్జెట్ పత్రాల్లో ఇవన్నీ చూపించక తప్పదు కదా. కానీ, అవన్నీ చూపించలేని పరిస్థితి వచ్చేసరికి చంద్రబాబు పడరాని పాట్లు పడుతున్నాడు. ఇప్పటికే రెండుసార్లు రివ్యూ అన్నాడు, అధికారుల ట్రాన్స్ ఫర్ అన్నాడు... చివరికి గవర్నర్ ప్రసంగానికి వచ్చే సరికి రూ.14 లక్షల కోట్లను కాస్తా రూ.10 లక్షలకు తగ్గించాడు. ఆ రూ.10 లక్షల కోట్ల విషయంలో అయినా గవర్నర్ తో నిజాలు చెప్పించాడా అంటే అదీ లేదు. ఓసారి నిజంగా రాష్ట్రంలో అప్పుల పరిస్థితి ఎలా ఉందో పరిశీలిద్దాం. నేను చెప్పేవన్నీ ఆర్బీఐ, కాగ్, స్టేట్ బడ్జెట్ డాక్యుమెంట్లలోని వివరాలు. చంద్రబాబు అనే వ్యక్తి గవర్నర్ తో కూడా అబద్ధాలు చెప్పించాడు, శ్వేతపత్రం పేరుతో మరీ అబద్ధాలు ఆడుతున్నాడు. జూన్ నెల వరకు తీసుకుంటే ఏపీ ప్రభుత్వం నేరుగా చేసిన అప్పు రూ.5.18 లక్షల కోట్లు. 2014లో చంద్రబాబు అధికారంలోకి రాకముందు రూ.1,18,051 కోట్ల అప్పు ఉంటే... 2019లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రూ.2,71,798 కోట్ల అప్పు ఉంది. జూన్ లో మా పాలన ముగిసే సమయానికి ప్రభుత్వ అప్పు రూ.5.18 లక్షల కోట్లుగా ఉంది. వాటికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ రుణాలు రూ.1.06 లక్షల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ లేని రుణాలు రూ.1.23 లక్షల కోట్లు ఉన్నాయి. మొత్తమ్మీద పూర్తిస్థాయిలో రాష్ట్ర అప్పులు చూస్తే రూ.7.48 లక్షల కోట్లు" అని జగన్ వివరించారు.

## ఆర్థిక శాఖపై శ్వేతపత్రం

ఉంది. విభజన తర్వాత ఏపీ తలసరి ఆదాయం రూ.93,903. అదే సమయంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104కి పెరిగింది. 2014లో వ్యవసాయం ఏపీలో 33 శాతం, తెలంగాణలో 19 శాతం ఉండేది. 2014లో పరిశ్రమలు ఏపీలో 23 శాతం ఉంటే, తెలంగాణలో 19 శాతం ఉన్నాయి. 2014లో సేవల రంగం ఏపీలో 44 శాతం ఉంటే, తెలంగాణలో 61 శాతానికి విస్తరించింది. ఒక్క హైదరాబాద్ వల్లనే సేవల రంగంలో రెండు రాష్ట్రాల మధ్య 17 శాతం తేడా నెలకొంది. ఇక, రాష్ట్రానికి పోలవరం జీవనాడి వంటిది. పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు నీరందుతుంది. ఏపీకి సుదీర్ఘ తీరప్రాంతం ఉండడం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళుతుంది. రూ.1167 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం చేకూరింది. విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కడప ఎయిర్ పోర్టులు అభివృద్ధి చేశాం. కాకినాడ సెజ్ కు 8 వేల ఎకరాల భూమి సేకరిస్తే, గత ప్రభుత్వ హయాంలో అంతా మార్చేశారు. రాష్ట్రంలో 8 లక్షల మందికి పైగా నైపుణ్య శిక్షణ ఇచ్చాం. కానీ, 2019 తర్వాత తప్పుడు పాలనతో పరిస్థితి తారుమారైంది. అస్తవ్యస్త విద్యుత్ కొనుగోళ్ల విధానం ద్వారా రూ.12,250 కోట్ల మేర అదనపు భారం పడింది. అక్రమ ఇసుక తవ్వకాలతో రూ.7 వేల కోట్ల నష్టం వాటిల్లింది. రూ.9,750 కోట్ల మేర ఖనిజ సంపదను దోచుకున్నారు. 101.16 ఎకరాల మడ అడవులను ధ్వంసం చేస్తే, ఎన్జీటీ రూ.5 కోట్ల జరిమానా వేసింది. పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోగా... అమరావతి, పోలవరం, శక్తి ఉత్పాదన రంగంలో కాంట్రాక్టులు రద్దయ్యాయి. ప్రభుత్వ అసమర్థత కారణంగా ఒక్క విద్యుత్ రంగంలోనే 1.29 లక్షల కోట్ల నష్టం వచ్చింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆయకట్టు నిర్ధారణలో జాప్యం కారణంగా రూ.45 వేల కోట్లు, డ్యామేజీలు, మరమ్మతులతో మరో రూ.4,900 కోట్లు, జల విద్యుత్ ఉత్పాదనలో జాప్యం కారణంగా రూ.3 వేల కోట్లు నష్టం వాటిల్లింది. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలకు వ్యతిరేక విధానం అవలంబించారు. మేం కేటాయించిన 227 ఎకరాల భూములను ఉపసంహరించుకుని, పరిశ్రమలను తరిమేశారు. మా హయాంలో 5 లక్షల కోట్లతో పరిశ్రమలు పనులు ప్రారంభించాయి. 20 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు ఇచ్చాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమానికి బడ్జెట్ లో 34 శాతం ఖర్చు చేశాం. కానీ వీళ్లు అధికారంలోకి వచ్చాక పన్నులు విపరీతంగా పెంచేశారు. విద్యుత్ చార్జీలు పెరిగాయి, ఆర్టీసీ చార్జీలు పెంచారు, ఇసుక రేట్లు పెంచారు, పెట్రోల్ ధరలు పెంచారు, చివరికి చెత్త మీద కూడా పన్ను విధించారు. ఇవాళ్టికి రాష్ట్ర అప్పు రూ.9.74 లక్షల కోట్లు. ఇంకా కొన్ని లెక్కలు రావాల్సి ఉంది. తవ్వేకొద్దీ శవాలు బయటపడుతున్నట్లు అప్పులు బయటికొస్తున్నాయి. తలసరి అప్పు రూ.74,790 నుంచి రూ.1,44,336 పెరిగింది. మరోవైపు ఆదాయం 13.2 శాతం నుంచి 9.5 శాతానికి పడిపోయింది. తలసరి ఆదాయం తగ్గింది, తలసరి అప్పు పెరిగింది. మరి డీబీటీ అన్నారు కదా... ఎక్కడికి కొట్టుకుపోయింది? ఎందుకు అప్పు చేయాల్సి వచ్చింది? పేదవాడికి ఉపయోగపడాల్సిన కార్యక్రమాలు చేయలేదన్న విషయం ఈ గణాంకాల ద్వారా చాలా స్పష్టంగా అర్థమవుతోంది" అంటూ చంద్రబాబు వివరించారు.

## మోహరిస్తున్న పాకిస్థాన్

దీంతో పాక్ ఆర్మీ భారత్ సరిహద్దుకు అదనపు బలగాలను పంపించింది. 23వ పదాతిదళ డివిజన్‌లోని 3-పీవోకే బ్రిగేడ్, 2-పీవోకే బ్రిగేడ్‌లలో అదనపు బలగాలను మోహరించింది. ఈ మేరకు వెనుక సరిహద్దు ప్రాంతాల్లో రక్షణ కోసం అదనపు భద్రతను మోహరించినట్లు వెలుగులోకి వచ్చింది. పాక్ ఆర్మీ చీఫ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని సీనియర్ అధికారులందరితో మాట్లాడినట్లుగా తెలుస్తోంది. మరోవైపు నియంత్రణ రేఖని భారత సైన్యం నిశితంగా పరిశీలిస్తోంది. భారత భూభాగాల్లో దాక్కొని ఉంటారని భావిస్తున్న 55-60 మంది ఉగ్రవాదుల కోసం భారత ఆర్మీ గాలిస్తోంది. ఇటీవల పీవోకేలోని పాక్ ఆర్మీ అధికారులు, స్పెషల్ సర్వీస్ గ్రూప్ (ఎస్ఎస్‌జి) బోర్డర్ యాక్షన్ టీమ్ సభ్యులతో పాటు ఉగ్రవాదులు ఒకే చోట ఉన్నట్లు భారత భద్రతా ఏజెన్సీలకు విశ్వసనీయ సమాచారం అందింది. ఇక సరిహద్దు ప్రాంతాలలో అనేక మంది ఉగ్రవాదులతో పాకిస్థాన్ రేంజర్లు కనిపించారు. దీంతో ఇండియన్ ఆర్మీ అప్రమత్తమైంది.

ద్రాస్ నుంచి పాకిస్థాన్‌కు మోదీ హెచ్చరిక

కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా 'ద్రాస్ వార్ మెమోరియల్' వద్ద కార్గిల్ యుద్ధ అమరవీరులకు మోదీ నివాళులు అర్పించారు. "ఉగ్రవాదంలో ఆరితేరిన వారు నా గొంతును నేరుగా వినగలిగే ప్రదేశం నుంచి మాట్లాడుతున్నాను. దుర్మార్గపు ఉద్దేశాలు ఎప్పటికీ ఫలించబోవని ఈ ఉగ్రవాద పోషకులకు నేను చెప్పాలనుకుంటున్నాను. మా సైనికులు తీవ్రవాదాన్ని అణిచివేస్తారు. లడఖ్ అయినా, జమ్మూ కాశ్మీర్ అయినా అభివృద్ధి పథంలో వచ్చే ప్రతి సవాలునూ భారత్ ఓడిస్తుంది" అని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. దుష్ట విధానాలు ఎప్పటికీ విజయవంతం కావోవని మోదీ గట్టి సందేశాన్ని ఇచ్చారు. పాకిస్థాన్ చరిత్ర నుంచి ఏమీ నేర్చుకోలేదని మోదీ విమర్శించారు.

## రైతాంగాన్ని ఆదుకోండి

మారిన కాలువల నిర్వహణ కారణంగా పంట పొలాలు నీట మునిగాయని, తీవ్ర స్థాయిలో పంట నష్టం జరిగిందని షర్మిల వివరించారు. "వరద ప్రభావిత ప్రాంతాల్లోని రైతుల దుస్థితి పట్ల మీ క్యాబినెట్ సహచరులు కానీ, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు కానీ ఒక్కరు కూడా మాట్లాడకపోవడం నిరాశ కలిగించింది. మీ ప్రభుత్వం గుప్పించిన హామీలు, వాగ్దానాలు... మీరు వ్యవహరిస్తున్న తీరు విరుద్ధంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున మిమ్మల్ని గట్టిగా కోరుతున్నది ఏంటంటే... రైతుల కష్టాలను రాష్ట్ర ఎమర్జెన్సీగా ప్రకటించండి. రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తగిన నష్టపరిహారం చెల్లించేందుకు వీలుగా వెంటనే పలు బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి పరిశీలనకు పంపండి. కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం వల్లే పంట పొలాలు మునకకు దారితీసింది. గత ప్రభుత్వం కాలువల నిర్వహణను విస్మరించింది. కాలువల మరమ్మతులకు ఉద్దేశించిన నిధులను గత ప్రభుత్వం దారిమళ్లించింది. వెంటనే కాలువల మరమ్మతులకు నిధులు కేటాయించాలని మీ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అంతేకాదు, గత ప్రభుత్వం రైతులకు ధాన్యం సేకరణ బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసింది. ఇప్పుడు వర్షాలు, వరదలతో సతమతమవుతున్న ఆ రైతులకు బకాయిలు కూడా చెల్లించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల తన లేఖలో వివరించారు.

## పోల్చిన సీఎం చంద్రబాబు

ఎక్కడా చూడలేదని, అందుకే అతడిని ఎస్కోబార్ తో పోల్చు తున్నానని చంద్రబాబు తెలిపారు. "పాబ్లో ఎస్కోబార్ కొలంబియా దేశానికి చెందిన డ్రగ్ లార్డ్. అతడొక నార్కో టెర్రరిస్ట్. ఘోరమైన విషయం ఏంటంటే... అలాంటి వ్యక్తి రాజకీయ నేతగా మారాడు. మాదక ద్రవ్యాల అమ్మకాన్ని మరింత విస్తరించాడు. ఆ సమయంలో అతడు సంపాదించిన సొమ్ము అక్షరాలా రూ.2.51 లక్షల కోట్లు. ఇప్పుడా సొమ్ము విలువ రూ.7.54 లక్షల కోట్లు. కేవలం డ్రగ్స్ అమ్మి అతడు అంత సంపాదించాడు. జగన్ కూడా టాటా, అంబానీలను మించి ధనవంతుడు కావాలనుకున్నాడు. కొందరికి అవసరాలు ఉంటాయి, కొందరికి దురాశ ఉంటుంది, కొందరికి వెర్రి వ్యామోహం ఉంటుంది, ఆ వెర్రి వ్యామోహం ఉన్న వాళ్లు ఏమైనా చేస్తారు" అంటూ చంద్రబాబు వివరించారు.

## ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ లు..!!

మంత్రి మండలి ఆమోదం తెలిపిన అంశం ప్రస్తావనకు వచ్చింది. మంత్రుల పేషీల్లో ఓఎస్డీ, పీఎస్, పీఏ పోస్టులతో పాటు కొత్తగా ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పేరుతో కొత్త పోస్టుని ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చ జరిగింది. ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ కేబినెట్‌లోని ప్రతి మంత్రికీ ఎంబీఏ చదివిన ఒక ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌ను పాలనా వ్యవహారాల్లో సహాయకారిగా నియమించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మంత్రుల పేషీల్లో ఉండాల్సిన సిబ్బందికి సంబంధించిన ప్రతిపాదనలను కేబినెట్ సమావేశంలో ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకాలకు మంత్రివర్గం ఆమోదం తెలపాల్సి ఉండడంతో గురువారంనాటి సమావేశంలో సంబంధిత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించారు. ప్రతీ పేషీకి 8 మంది దీని ప్రకారం ప్రతి పేషీకి 8 మంది చొప్పున సిబ్బందిని మంజూరు చేశారు. ఇందులో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పోస్టు కూడా ఉంది. గతంలో ఈ పదవి లేదు. దీనిని కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేస్తారు. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసి సూచనలు, సలహాలు ఇవ్వడం కోసం ఈ పోస్టును కొత్తగా సృష్టించారు. మంచివారిని చూసి పేషీల్లో సిబ్బందిగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంత్రుల కార్యాలయాల్లో ఆరోగ్యకర వాతావరణం ఉండాలని, శాఖాపరమైన అంశాలపై వెంటనే ప్రతిస్పందించే వారిని చూసి పెట్టుకుంటే ఫలితాలు బాగా ఉంటాయని సూచించారు. చంద్రబాబు సూచనలు ఇదే సమయంలో మంత్రులకు చంద్రబాబు కీలక సూచనలు చేసారు. హంగు, ఆర్భాటాలు వద్దని, మనం చేసే పనుల వల్లే మనకు గుర్తింపు రావాలని సీఎం అన్నారు. ఏ అంశంలోనూ మితిమీరిన పెత్తనం వద్దని తేల్చిచెప్పారు. పరిపాలన ప్రక్రియలో మనం భాగస్వాములమే తప్ప సర్వం మనమే అన్నట్లుగా ఉండకూడదని సూచించారు. పింఛన్ల పంపిణీలో మంత్రులు విధిగా పాల్గొనాలి ఆదేశించారు. ఫలానా వాళ్లు మనకు ఓటు వేయలేదు కాబట్టి, పింఛను ఆపేస్తామనడం వంటివి చేయవద్దని దిశానిర్దేశం చేశారు.

## జగన్ సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీ పెద్దలనే అడగాలని ఆయన మీడియాను కోరారు. తాము ఢిల్లీలో ధర్నా చేసినపుడు అన్ని పార్టీలను పిలిచామని అందులో బీజేపీ కాంగ్రెస్ కూడా ఉన్నాయని ఆయన చెప్పారు. అయితే కాంగ్రెస్ నేతలు ఎందుకు తమ ధర్నాకు వచ్చి మద్దతు ఇవ్వలేదు అన్నది వారినే అడగాలి తప్ప తమను కాదని అన్నారు. జగన్ ఈ రకమైన సమాధానం చెప్పడం ద్వారా రెండు విషయాలలో క్లారిటీ ఇచ్చారు. ఒకటి కాంగ్రెస్ ని తాను పిలిచినా రాలేదు అని ఆ పార్టీకి తమతో రాజకీయ విభేదాలు అలాగే ఉన్నాయని చెప్పడం ఒకటైతే తెలుగుదేశం పార్టీతో కాంగ్రెస్ సన్నిహితంగా ఉంటూ పరోక్షంగా సహాయం చేస్తోంది అన్నది మరో విషయంగా చెప్పారు. అంటే జగన్ ఆరోపణలు కాస్తా సంచలనం గానే ఉన్నాయి. కేంద్రంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయేతో అధికారం పంచుకుంటూ కూడా బాబు కాంగ్రెస్ తో అదే టైం లో క్లోజ్ రిలేషన్స్ మెయిన్ టెయిన్ చేస్తున్నారు అని ప్రధాన ఆరోపణ జగన్ చేసారు. ఇది నిజంగా కేంద్రంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే సర్కార్ పెద్దలకు బాంబు లాంటి వార్త అనే చెప్పాలి. కేవలం టీడీపీ జేడీయూ మద్దతుతోనే కేంద్రంలో ఎన్డీయే అధికారంలో ఉంటోంది. అలాంటిది జగన్ చేసిన ఆరోపణలు చూస్తే రేవంత్ రెడ్డి ద్వారా కాంగ్రెస్ పెద్దలు బాబు టచ్ లో ఉంటున్నారు అంటే కనుక అలాంటి ఆరోపణల మీద అలెర్ట్ కావాల్సింది ఎన్డీయే పెద్దలే అని అంటున్నారు. బహుశా అలా అలెర్ట్ కావాలని బాబుతో గ్యాప్ పెరగాలని కూడా భావించి జగన్ ఈ తరహా కామెంట్స్ చేసి ఉంటారా అన్న చర్చ కూడా వస్తోంది. ఈ రోజుకు అయితే కేంద్ర బీజేపీ పెద్దలు బాబుని నమ్మకమైన నేస్తంగానే చూస్తున్నారు. అయితే అలా చూడడానికి లేదని చెప్పడమే జగన్ ఆరోపణల వెనక ఉన్న వ్యూహమా అని కూడా ఆలోచించాల్సి ఉంది. అంతే కాదు బీజేపీ ని కాంగ్రెస్ ని ఇద్దరినీ తన ధర్నాకు పిలిచాను అని జగన్ చెప్పారు. అంటే తాను న్యూట్రల్ విధానమే ఈ రోజుకీ కొనసాగిస్తున్నాను అని చెప్పడం కూడా ఆయన ఉద్దేశ్యమా అన్న చర్చ వస్తోంది. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీని ధర్నాకి పిలవడం ద్వారా జగన్ ఆ పార్టీతో పాత వైరాన్ని పక్కన పెట్టాలనుకున్నారు అన్నది కూడా అర్థం అవుతోంది. మరి కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు రాలేదు అన్నది చూస్తే జగన్ చెప్పిన మాటలే నిజమా లేక కాంగ్రెస్ కి ఏపీలో బలపడేందుకు వేరే ఆలోచనలు ఉన్నాయా అన్నది కూడా చూడాల్సి ఉంది. ఎందుకంటే ఏపీలో బీజేపీ టీడీపీ పొత్తు ఉంది. కాంగ్రెస్ కి తానుగా ఏపీలో అధికారంలోకి రావాలని ఉంది అని అంటున్నారు. దానికి వైసీపీ అడ్డంకి గా భావిస్తే మాత్రం ఆ పార్టీతో కలవదు అన్నదే రాజకీయ సూత్రంగా చెబుతున్నారు.

## ఆఫర్ చేసిన లోక్ సభ హౌస్ కమిటీ

సంబంధించి రాహుల్ గాంధీ నుంచి సమాధానం రావాల్సి ఉందని తెలుస్తోంది. లోక్ సభలో ఆయన ప్రతిపక్ష నేత కాబట్టి కేబినెట్ ర్యాంక్ కలిగి ఉన్నారు. ఆయన టైప్ 8 బంగ్లాకు అర్హులు. టైప్ 8 బంగ్లాను కేబినెట్ మంత్రులు, సుప్రీంకోర్టు, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులు, సహాయమంత్రులు, కేంద్ర ప్రభుత్వంలోని కీలక కార్యదర్శులకు కేటాయిస్తారు.

## అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయిన బాలయ్య

సమీకరణాలు అడ్డు రావడంతో పాటు, టీడీపీతో కూడా బీజేపీ, జనసేన పార్టీలతో కలిసి అధికారం పంచుకోవాల్సి రావడంతో, బాలకృష్ణకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో ఆయన అభిమానులు పూర్తి నిరాశలో కూరుకుపోయారు. దీని కారణంగానే ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం బాలకృష్ణ అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయారనే వాదన తెర మీదకు వచ్చింది. అయితే తాజాగా ఆయన సన్నిహితులు అలాంటిది ఏమీ లేదని క్లారిటీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు భారీ శుభవార్త.. ఏపీ ప్రభుత్వ కీలక నిర్ణయం బాలకృష్ణ ఎప్పుడు కూడా పదవులపై ఆశలు పెట్టుకోలేదని, ఆయన మనస్తత్వం అలాంటి కాదని సన్నిహితులు చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో సినిమా షూటింగ్‌లకు బాలకృష్ణ గ్యాప్ ఇచ్చారని, ఇప్పుడు ఎన్నికలు పూర్తి కావడంతో ,మధ్యలోనే ఆగిపోయిన షూటింగ్‌లను ఆయన పూర్తి చేస్తున్నారని బాలకృష్ణ సన్నిహితులు క్లారిటీ ఇచ్చారు. బాలకృష్ణ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్లే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేకపోయారని బాలకృష్ణ అనుచరులు వివరణ ఇచ్చారు.

## 'రెడ్ బుక్ ఇంకా తెరవనేలేదు'

జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెబితే.. అసలు సత్యాలేమిటో తాము వివరిస్తామని.. ఆయన్ని గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా వివరిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రెడ్ బుక్ ప్రస్తావన తెచ్చిన లోకేష్.. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే సుమారు 90 బహిరంగ సభల్లో చెప్పినట్లు తెలిపారు. తప్పు చేసిన వారందరి పేర్లు ఆ రెడ్ బుక్ లో చేర్చి, చట్టప్రకారం శిక్షిస్తామంటూ చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అయితే... తానింకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారని లోకేష్ ఎద్దేవా చేశారు. ప్రతీ చోటా రెడ్ బుక్ పేరిట హోర్డింగులు పెడితే సమాజానికి, పోలీసులకు ఏమి సంకేతాలు ఇస్తున్నట్లు అని జగన్ ప్రశ్నించారు. మేము గొడవలు చేస్తాము, హత్యలు చేస్తాము, అత్యాచారలు చేస్తాము, దాడులు చేస్తాము.. అయినా కూడా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించండి అని చెప్పినట్లు కాదా అని జగన్ తాజాగా ప్రశ్నించారు. అయితే లోకేష్ మాత్రం... తానింకా రెడ్ బుక్ ఓపెనే చేయలేదని అంటున్నారు. రెడ్ బుక్ విషయంలో తాను చేసిన కామెంట్లకు కట్టుబడే ఉన్నానని పునరుద్ఘాటిస్తున్నారు.

## సీఐడీ కీలక నిర్ణయం..!!

కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్‌బీసీఎల్) గత ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి వాసుదేవరెడ్డి నెలన్నర రోజులుగా పరారీలో ఉన్నారు. ఇప్పటికే పలు అభియోగాలు ఎదుర్కొంటున్న ఆయన కోసం సీఐడీ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. వాసుదేవరెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశం ఉందన్న సమాచారంతో లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. అజ్ఞాతంలో ఉన్న ఆయన మరోవైపు అరెస్టు నుంచి తప్పించుకునేందుకు తన న్యాయవాదులతో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విజయవాడలోని ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి కీలక ఫైళు ్లు, కంప్యూటర్ పరికరాలు, ఇతర కీలక పత్రాలు చోరీ చేశారన్న ఫిర్యాదుతో జూన్ 6న సీఐడీ అధికారులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఆ తర్వాతి రోజే హైదరాబాద్‌లోని వాసుదేవరెడ్డి ఇంట్లో సీఐడీ సోదాలు నిర్వహించింది. అప్పటికే ఆయన పరారయ్యారు. మద్యం అమ్మకాలు,అక్రమాల పైన తాజాగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేసారు. అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. నాసిరకం మద్యం, అమ్మకాల్లో అవకతవకలపైన ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించింది.

# ఏపీలో మూడు విమానాశ్రయాల పేర్ల మార్పు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విమానాశ్రయాలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మూడు ఎయిర్‌పోర్టుల పేర్లకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపింది. తిరుపతి విమానాశ్రయాన్ని శ్రీవేంకటేశ్వర ఎయిర్‌పోర్టుగా, విజయవాడ ఎయిర్ పోర్టుకు నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) పేరు పెట్టాలని ప్రతిపాదనలు పంపింది.

ఇక, కర్నూలు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఏపీ నుంచి మూడు విమానాశ్రయాలకు పేర్లను సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినట్లు పౌర విమానయాన సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. రాష్ట్రంలోని తిరుపతి ఎయిర్‌పోర్ట్ పేరును శ్రీ వేంకటేశ్వర విమానాశ్రయంగా మార్చాలని ఏపీ సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందని లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంగా పౌరవిమానయాన సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ చెప్పారు.

ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలోని మరో రెండు విమానాశ్రయాల పేర్ల మార్పునూ ప్రతిపాదించింది. కాగా, 10 రాష్ట్రాలు 22 ఎయిర్ పోర్టుల పేర్ల మార్పు కోసం ప్రతిపాదనలు పంపాయని మంత్రి వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎయిర్ పోర్టును విద్యాపతి విమానాశ్రయంగా మార్చాలని బీహార్ ప్రభుత్వం కోరింది. ఉత్తరప్రదేశ్, హర్యానా, కర్ణాటక, మధ్యప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, పంజాబ్, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలు కూడా తమ రాష్ట్రంలోని పలు విమానాశ్రయాల పేర్లను మార్చాలని కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖకు ప్రతిపాదనలు పంపాయని కేంద్రమంత్రి తెలిపారు.

## ఎడిటర్ వాయిస్

### సాహిత్య విమర్శకి కొత్త దిశ

రెండేళ్ళ క్రితం వెలువడిన సాహిత్యవ్యాసాల సంపుటి 'దిక్చక్రం' లోని మొత్తం 48 వ్యాసాల్లో పర్యాప్తమై వున్న రచయిత విస్తృత విషయ పరిజ్ఞానం, దేశవిదేశాల సాహిత్య అధ్యయనసారం మనల్ని ఆశ్చర్య పరుస్తుంది. రెండు కథాసంపుటాలు వెలువరించిన కథారచయితగా, అనువాదకుడిగా మాత్రమే మనకు పరిచితుడైన, ఒక నాన్ అకడెమిక్ ఐన ఆడెపు లక్ష్మీపతి, అకడెమిక్ పండితులకు, పరిశోధకులకు తీసిపోని స్థాయిలో, వివిధ సాహితీ పక్రియలు- కవిత్వం, కథ, నవల, నాటకం- గురించి, నూతన, పాశ్చాత్యసాహితీ ధోరణులైన మ్యాజికల్ రియలిజం, పోస్ట్ మోడర్నిజం, ఎగ్జిస్టెన్షి యలిజం గురించి... పలు రచనల ప్రస్తావింపులతో అనేక అంశాలు సులభశైలిలో చెప్పినతీరు, వర్తమాన తెలుగుకవిత్వం, కథ, నవలలని- కొందరి రచనలు దృష్టాంతంగా తీసుకుని- కొత్త కోణంలో, కొం డొకచో నిర్మొహ మాటమైన వ్యాఖ్యానాలతో విశ్లేషించిన పద్ధతి అనన్యసామాన్యం. ఎంతో జ్ఞానతృష్ణ వుంటే తప్ప ఇంత లోతైన, విస్తారమైన అధ్యయనం సాధ్యం కావు. రచయిత పాశ్చాత్య సాహిత్యాన్ని, విమర్శ గ్రంథాల్ని విరివిగా చదివి ఉండటమే కాక ఆ అధ్యయన ప్రభావంతో అలవడిన సరికొత్త చూపుతో తెలుగు సాహిత్యాన్ని విశ్లేషించేందుకు చేసిన ప్రయత్నం 'దిక్చక్రం' ప్రతి పేజిలో మనకు కనపడుతుంది. లక్ష్మీపతి ఈ గ్రంథాన్ని చాలా విశిష్టమైన తెలుగు పదజాలంతో రాశారు. కొన్నివ్యాసాలు చదువుతుంటే ఈ తెలుగు కంటే ఇంగ్లిష్ లోనే హాయిగా ఉంటుందేమో అనిపించేలా తెలుగులోని పారిభాషిక పదాలు వాడారు. కానీ కించిత్ శ్రమ తీసుకుని చదివితే సగటు పాఠకులకు, విద్యార్థులకు ఈ పుస్తకం నుంచి అపురూపమైన సాహిత్య సమాచారజ్ఞానం లభిస్తుంది. 'దిక్చక్రం'లోని వ్యాసాలు కవిత్వం, కథలు, నవలలు, కొత్త రచనా రీతులు, వాదాలు, తాత్విక ధోరణులు అని నాలుగు విభాగాలుగా విభజించి ఉన్నాయి. మొదటి మూడు విభాగాల్లో తెలుగులో తనకు నచ్చిన కొన్ని గ్రంథాల్ని తీసుకొని వాటిని తనవైన తూనికరాళ్ళతో పరిశీలించి చక్కని విమర్శ చేశారు లక్ష్మీపతి. కవిత్వవిభాగంలో, డా.ఏనుగునర్సింహారెడ్డి 'మూలమలుపు' సంపు టిలోని కవితలు విస్తారమైన వస్తువిభిన్నతను ప్రదర్శిస్తూ కవిలోని సునిశిత పరిశీల నాశక్తికి, అమితమైన స్పందనాశీలతకు తార్కాణంగా నిలుస్తా యంటారు. ఈ వ్యాసంలో కవిత్వంపై, కవిత్వని ర్మాణంపై సూచనలు, దేశవిదేశాల ప్రముఖ కవుల కొన్ని కవిత్వ చరణాలు ఉన్నాయి.

డా.బాణాల 'కుంపటి' దీర్ఘకవితపై రాస్తూ కంసాలి వృత్తిపని, గ్రామీణ సమిష్టిచిత్రంలో ఆ వృత్తిబాధ్యత, కుటుంబ సంబంధాలు, చిన్ననాటి జ్ఞాపకాలు, సాదాసీదా వ్యక్తిత్వాలు, కల్లోలాలు, జీవనసంక్షోభాల్ని చిత్రించ డానికి కవి 'కుంపటి'ని ఎంతో ఔచిత్యవంతంగా కవితావస్తువుగా తీసుకున్నాడు అని ఉద్ఘాటిస్తాడు. బి.ఎస్.ఎం.కుమార్ 'నిఘాలు, వృత్తాలు, వెల్తురారిన కళ్ళు' కవిత్వ సంపుటికి ముందుమాటలో కుమార్ ప్రత్యేకమైన వ్యక్తీకరణ పద్ధతిని, శైలిని నిష్పాక్షికంగా అంచనా వేస్తూ, ఆ కవిత్వాన్ని వినసొంపైన స్వాప్నిక రాగాలాపనగా అభివర్ణిస్తూ అతని కవిత్వంలో ఉన్నప్పటికీ ఆనదింపచేసే విషయాలు చాలా ఉన్నా యంటూ, అది దేనికి అనుకరణ కాదని, కవిపై ఎవరి ప్రభావంలేదని, అద్భుతమైన ప్రతీకల్తో, అనితరసాధ్యమైన మెటఫర్లతో చిక్కని కవిత్వం రాశాడని ప్రశంసిస్తాడు. కానీ సామాన్య పాఠకులకు అర్థం కానంత జటిలమైన కవిత్వం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడతాడు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# చిరుద్యోగులపై బ్రహ్మాస్త్రమా!

**రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కొత్తగా వచ్చిన ఏ ప్రభుత్వమైనా కొత్త ఒక వింత, పాత ఒక రోత అన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నాయి. తెలుగుదేశం నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కూడా ఇదే పద్ధతిని శ్వేతపత్రాల రూపంలో చెప్పుకుంటున్నది. అంతవరకే అయితే అభ్యంతరం లేదు. అలా కాకుండా గత ప్రభుత్వంలో నియమితులయ్యారన్న సాకుతో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, అంగన్‌వాడీ కార్మికులు, ఆశా కార్యకర్తలు, మంచినీటి పథకం కార్మికులు, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు ఇలా అనేక రంగాల చిరుద్యోగులను తొలగించడం తీవ్ర అభ్యంతరకరం. రోజువారీ వేతనం మీద ఆధారపడి అస్తు బిస్తుగా బతుకుతున్న చిరుద్యోగులు ఈ మాత్రం ఉపాధి కూడా పోతే జీవించడమే కష్టమవుతుంది. ఇలాంటి చర్యలను ప్రజలు హర్షించరు. గతంలో ఆ పార్టీ చేసింది కదా అని సమర్థించుకోవడం విజ్ఞత కాదు. ఆ పార్టీ వదిలిన చెప్పుల్లో కాళ్ళు పెట్టి కొత్త గమ్యానికి చేరలేరని కొత్త పాలకులు గుర్తించాలి.**



పార్టీలకు అధికారం శాశ్వతం కాదు, కానీ ప్రజలకు వివిధ సేవలు అందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం శాశ్వతం. ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ యంత్రాంగం ద్వారానే ప్రజాపాలన అందించాలి. రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది కార్మికులు వివిధ ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా పనిచేస్తున్నారు. అంగన్వాడీ సెంటర్లలో లక్ష మందికి పైగా, మధ్యాహ్న భోజన ఏజెన్సీల కింద 80 వేల మంది, ఆశా కార్మికులుగా 45 వేల మంది, ఆర్పీలుగా మరో 28 వేల మంది విధులు నిర్వహి స్తున్నారు. వీరిలో అత్యధికమంది మహిళలు, పేదలు. ఈ కార్మికుల ద్వారా అమలవుతున్న పథకాలన్నీ పేదరిక నిర్మూలన, తల్లుల, పిల్లల ఆరోగ్యం, పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక నిర్వహణ లాంటి కీల కమైన లక్ష్యాలతో అమలవుతున్నాయి. ఈ పథకాల అమలు కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులకు మాత్రం కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, రిటైర్‌మెంట్ సదుపాయం లాంటివి కూడా అమలు కావడంలేదు. అరకొర వేతనంపై అధారపడి జీవించే ఈ కార్మికులు ప్రభుత్వాలు మారినప్పుడల్లా అభద్రతతో జీవించాల్సి వస్తుంది. అధికార పార్టీ నాయకులు చేసే వేధింపులు పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. మున్సి పాలిటీ, పంచాయితీలలో సుమారు 80 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో అత్యధికులు దళితులు. ఈ కార్మి కులు చేస్తున్న పని శాశ్వతమైనా, వీరి ఉపాధి మాత్రం కాంట్రాక్టు పద్ధతిలో సాగుతుంది. రిటైర్‌మెంట్ అయినా మున్సిపల్, పంచాయితీ కార్మికుల స్థానంలో శాశ్వత ఉద్యోగులను నియమించని పాలక పార్టీలన్నీ దళిత అభివృద్ధి గురించి నిత్యం మాట్లాడుతుంటాయి. నా దళితులు అన్న మాజీ ముఖ్యమంత్రి, దళిత పెద్దకొడుకునని చెప్పుకున్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఈ రంగంలోని కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ కూడా చేయడంలేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో ఫీల్డ్ అసిస్టెంట్లు, గోపాల మిత్ర, ప్రకృతి వ్యవసాయ శాఖ, ఆర్టీసి, విద్యుత్ లాంటి అనేక రంగాల్లో వేలాది మంది కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేదు. ఈ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రాని పాలక పార్టీలు, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో పని చేస్తున్న వారిని తొలగించి తమ అనుచరులను నియమించుకోవడం మన రాష్ట్రంలో గత పది సంవత్సరాల్లో పెద్ద ఎత్తున పెరిగింది. ఇలా తొలగించడం తమ హక్కు లాగా స్థానిక నేతలు భావిస్తున్నారు. చిరుద్యోగులను బెదరించడం, బలవంతాన రాజీనామాలు చేయించడం లాంటి సంఘటనలతో కొందరు కార్మికులు బలవన్మర ణాలకు సిద్ధం అవుతున్న పరిస్థితి రావడం కొత్త ప్రభుత్వానికి శుభపరిణామం కాదు. రాష్ట్రంలో రెండు ప్రాంతీయ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ కుటుంబాల వరకు రాజకీయ విభజనకు దారితీసింది. తమకు ఓటు వేయని వారంతా తమ శత్రువులే అని గతంలో వైసిపి, ప్రస్తుతం టిడిపి భావించే ధోరణి పెరిగింది. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి పాలన కాలంలో నియమితులయ్యారనే సాకుతో అనేక జిల్లాల్లో అసంఘటిత రంగ కార్మికులను తొలగించి తమ అనుచరులను నియమించుకుంది. నేడు అదే విధానాన్ని టిడిపి కొనసాగిస్తుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే అనంతపురం, పల్నాడు జిల్లాలో స్థానిక తెలుగుదేశం నాయకులు వందలాది మధ్యాహ్న భోజన ఏజెన్సీ కేంద్రాల్లోకి వెళ్ళి వంట సామాగ్రిని తమ స్వాధీనం చేసుకున్నారు. ఈ ధోరణి క్రమంగా అనేక జిల్లాలకు విస్తరించింది. మరికొన్ని జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాలపై టిడిపి జెండాలు ఎగురవేశారు. అంగన్వాడీలను, ఆశా లాంటి రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను తొలగించడానికి సాంకేతికంగా కష్టం కావడంతో అనేక జిల్లాల్లో భయపెట్టి బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చాము కాబట్టి మీరు ఖాళీ చేయాల్సిందే అంటూ స్థానిక నాయకులు బెదిరిస్తుంటే అటు ఎంఎల్ఏలు, ఇటు అధికారులు తమకు ఈ విషయాలు ఏమీ తెలియనట్లు వుంటున్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో కాంట్రాక్టు కార్మికుల్లో కొందరిని తొలగించడమే కాక, సంఘాలు, హక్కులు అంటే ఇక్కడ కుదరదని సంఘ నాయకులను ఇంటికి పిలిపించుకుని మున్సిపల్ చైర్మెన్ బెదిరించాడు. రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించారు. కొత్తవారిని నియమించకపోవడంతో కూలీలకు ఉపాధి పనులు తగ్గిపోయాయి. డ్వాక్రా సంఘాల తీర్మానం పేరుతో వేలాది ఆర్పీలను తొలగిస్తున్నారు. గతంలో ఆ పార్టీ చేసింది కాబట్టి ఇప్పుడు మేము చేస్తామని చెప్పడం ఎలా సమర్థనీయం. గతంలో కార్మికుల అక్రమ తొలగింపులు, అమలుకు నోచుకోని హామీలు, ఉద్యమాల నిర్బంధం ద్వారా అణచివేత లాంటి తీవ్రమైన తప్పులు చేసినందునే వైసిపి కి కార్మికులు, ప్రజలు పెద్ద శిక్షే వేశారని టిడిపి గుర్తించాలి. గతంలో ఉద్యమించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ముఖ్యంగా అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ కార్మికులు చేసిన సమ్మెలకు మద్దతు ఇచ్చిన టిడిపి నాయకులు నేడు ఆ చిరుద్యోగులను తొలగించడం ఏం విధానం? 1991 తర్వాత దేశంలో 1995 నుండి రాష్ట్రంలో ప్రైవేటీకరణ విధానాలు వేగంగా అమలయ్యాయి. దీనివల్ల ప్రభుత్వ రంగంలో ఉపాధి అవకాశాలు భారీగా తగ్గిపోయాయి. శాశ్వత పనిలో కాంట్రాక్టు విధానం ఉండరాదని దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పాలక పార్టీలు తుంగలో తొక్కాయి. అన్ని శాఖల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాన్ని పాలక పార్టీలన్నీ అమలు చేశాయి.

## బిజినెస్ వాయిస్

### పసిడి ప్రియులకు లక్ష్మీదేవి కటాక్షం..

**రూ.10,900 తగ్గిన గోల్డ్ రేటు**



దేశీయంగా పసిడి ధరలు భారీ పతనాన్ని చూస్తున్నాయి. అంతర్జాతీయంగా ఇన్వెస్టర్ల ప్రణాళికలు మారుతున్న వేళ నేడు గోల్డ్ రేట్లు తగ్గాయి. అమెరికా బాండ్ మార్కెట్లలోకి ఇన్వెస్టర్లు తమ డబ్బును ప్రవహింపజేస్తూ పసిడి నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకోవటం దీనికి కారణంగా తెలుస్తోంది. దీంతో భారతీయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి రక్షాబంధన్, దీపావళి, పెళ్లిళ్ల సీజన్ ముందు 22 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు నిన్నటి కంటే రూ.10,000 పతనాన్ని చూసింది. ఈ క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో పసిడి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో రూ.6415, ముంబైలో రూ.6300, దిల్లీలో రూ.6315, కలకత్తాలో రూ.6300, బెంగళూరులో రూ.6300, కేరళలో రూ.6300, వడోదరలో రూ.6305, జైపూరులో రూ.6315, నాశిక్ లో రూ. 6303, అయోధ్యలో రూ.6315, బళ్లారిలో రూ.6315, నోయిడాలో రూ.6315, గురుగ్రాములో రూ.6315 వద్ద విక్రయించ బడుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు 100 గ్రాములకు నిన్నటితో పోల్చితే నేడు ఏకంగా రూ.10,900 తగ్గుదలను చూసింది. దీంతో దేశంలోని ముఖ్యమైన నగరాల్లో పడిపోయిన గోల్డ్ రేట్లను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.6998, ముంబైలో రూ.6873, దిల్లీలో రూ.6888, కలకత్తాలో రూ.6873, బెంగళూరులో రూ.6873, కేరళలో రూ. 6873, వడోదరలో రూ.6878, జైపూరులో రూ.6888, నాశిక్ లో రూ.6876, అయోధ్యలో రూ.6888, బళ్లారిలో రూ.6888, నోయిడాలో రూ.6888, గురుగ్రాములో రూ.6888గా కొనసాగు తున్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6300గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.6873 వద్ద కొనసాగుతోంది.

## ముక్తి సాధన కోసం...

# గకార చతుష్టయం





గాయత్రీదేవి వేదమాతగా ప్రశస్తి అందుకుంది. 'గయలు' అంటే ప్రాణాలు. 'త్రాయతే' అనే పదానికి పరిరక్షణ అని అర్థం. అందుకే ప్రాణ సంరక్షకురాలుగా గాయత్రిని ఆరాధిస్తారు. గాయత్రీ మంత్రంలోని "ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యమ్'ను పరిశీలిస్తే... 'ఓం (సర్వ రక్షణ), భూ (ఉనికి), భువ (జ్ఞాన రూపం), స్వ (ఆనంద స్వరూపం), తత్ (అటువంటి లక్షణ సమన్విత పరమేశుడు), సవితు (విశ్వ కర్త) వరేణ్యం (సర్వులతో ఆరాధనీయులు)' అనే భావార్థాలు ఇమిడి ఉన్నాయి. ఇవన్నీ సంప్రదాయ పరంగా, శాస్త్రీయంగా కూడా ప్రామాణికాలు.

అనంత ఫలప్రదం ఇక గోవింద నామం... 'గ'కార చతుష్టయంలో దీని పాత్ర అనంతం. 'శ్రీనివాసా, శ్రీవేంకటేశా, నిత్య నిర్మలా, భక్త వత్సలా, దినకర తేజా' అని స్మరణలు చేస్తారు ఆరాధకులు. 'గోవింద' అంటే భూ పరిరక్షకుడు. వేదాల వల్ల ఘనతరుడనే అంతరార్థమూ ఉంది. గోవింద నామం అనంత ఫలప్రదం. యోగవిద్యకు సంబంధించి సాధన చతుష్టయమనే మాట వివిపిస్తూ ఉంటుంది. వివేకంతో వ్యవహరించడం, యధాతథ స్థితిని గ్రహించగలగడం, సంపత్ లేదా సమతుల్యతను కోరుకోవడం, ఆత్మ జ్ఞాన ప్రాప్తికి పలు విధాలుగా ప్రయత్నించడం. ఇదంతా అభ్యాస సాధనాల క్రమం. వీటన్నిటి ఫలితంగా స్వయం పరిశీలన శక్తి విస్తారమవుతుంది. క్రమేణా ముక్తి ప్రాప్తికి మార్గం సులభతరంగా మారుతుంది. మానసిక, నైతిక పరమోన్నత స్థితే ముక్తి. అంటే... వ్యక్తి తన సహజత్వాన్ని పొందగలగడం. దీనికి మూలాధారం ఆత్మ నివేదన. దైవం పట్ల పరిపూర్ణ ప్రేమను వ్యక్తపరచే రీతి. భక్తి మార్గాలు ఎన్నో ఉంటాయి. వాటన్నిటికన్నా నివేదన విధానమే భగవంతుడిని, భక్తుడిని అనుసంధానిస్తుంది. పత్రం, పుష్పం, ఫలం, చివరికి నీటినైనా భక్తితో సమర్పిస్త ప్రీతిగా స్వీకరిస్తానన్నది గీతాచార్యుడి మాట. నిజానికి మనిషి శరీరం ఆకు వంటిదే. రాలిపోతుందే తప్ప, శాశ్వతం కాదు. అందువల్ల పత్ర అర్చనకు ఆ వ్యక్తి సంసిద్ధం కావాలి. తన మనోవనంలోని మొగ్గను పుష్పంలా వికసింప చేయాలి. ఆ వికసిత పుష్పమే విజ్ఞాన ఫలంగా రూపాంతరం చెందడాన్ని సమర్పణగా వర్ణిస్తుంది మన భారతీయ ధార్మిక చింతన. పవిత్ర గీత, పావన గంగ, శక్తిదాయక గాయత్రి, స్ఫూర్తిప్రదాయ గోవింద స్మరణలకు మనను మనం సమర్పించుకుంటేనే జీవితాలకు ధన్యత. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, భక్తి జ్ఞాన కర్మ యోగాదులు చాటి చెబుతున్నది ఇటువంటి ఆత్మ సమర్పణ పద్ధతినే.

## వర్షాకాలంలో జుట్టు రాలడాన్ని నివారించడానికి

# ఈ ఐదు న్యాచురల్ హెయిర్ ఆయిల్స్

వేసవి తర్వాత వర్షాకాలం ప్రారంభం అయింది మరియు ఈ సీజన్ జుట్టు రాలడానికి కారణం అవుతుంది. గాలిలో తేమ మరియు హుముడిటి కారణంగా, మూలాలు బలహీనంగా మారతాయి మరియు మన జుట్టు రాలిపోయే అవకాశాలు పెరుగుతాయి. పోషకాహారం మరియు జీవనశైలి మన జుట్టును ఎంత ప్రభావితం చేస్తుందో, వాతావరణం కూడా సమాన పాత్ర పోషిస్తుంది. మీరు జుట్టు రాలడం సమస్యతో పోరాడుతున్నట్లయితే, రుతుపవనాలు మీకు మరింత దారుణంగా మారవచ్చు. కాబట్టి మీరు మీ జుట్టు గురించి చాలా ఆందోళన చెందుతుంటే, జుట్టు మొదళ్లకు అవసరమైన పోషణను ఇవ్వండి. జుట్టు మూలాలకు బలం మరియు పోషణను అందించడానికి నూనెను రాయడం అనేది అత్యంత ప్రసిద్ధి చెందిన ఔషధాలలో ఒకటి కాబట్టి, ఈ వర్షాకాలంలో బలమైన మెరిసే జుట్టును పొందడానికి ఈ నూనెలను మీ జుట్టుకు రాయడం ప్రయత్నించండి. 1) ఎర్ర ఉల్లిపాయ నూనె

ఎర్ర ఉల్లిపాయ నూనె దాని అద్భుతమైన ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది స్కాల్ప్ యొక్క %జూ౧% స్థాయిని నిర్వహించడంలో సహాయపడుతుంది మరియు తద్వారా జుట్టుకు బలాన్ని అందిస్తుంది. వర్షాకాలంలో ప్రజల అత్యంత సాధారణ సమస్య అయిన చుండ్రు మరియు చిట్లిన జుట్టుతో వ్యవహరించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

2) భృంగరాజ్ ఆయిల్

జుట్టు రాలడం సమస్యకు ఆయుర్వేదంలో కొన్ని అద్భుతమైన నివారణలు ఉన్నాయి.

బృంగరాజ్ నూనె యొక్క మంచితనం జుట్టు పల్చబడటం మరియు బట్టతల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. బృంగరాజ్ జుట్టు కుదుళ్లను పోషించడంలో సహాయపడుతుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను కూడా పెంచుతుంది.

3) కొబ్బరి నూనె

కొబ్బరి నూనె జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు మరియు ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి తలకు లోతైన పోషణను అందించడంలో సహాయపడతాయి. ఇది తలకు చేరితే, జుట్టును బలపరుస్తుంది, అంతే కాదు, జుట్టు పొడిబారడాన్ని ఎదుర్కోవడంలో కొబ్బరి నూనె కూడా చాలా మంచిదని రుజువు చేస్తుంది.

4) లావెండర్ ఆయిల్



లావెండర్ ఆయిల్ వర్షాకాలంలో ఉత్తమమైన నూనెలలో ఒకటి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు స్కాల్ప్ డ్రై మరియు దురదను నివారిస్తుంది. గరిష్ట ప్రయోజనాల కోసం లావెండర్ నూనెను ఇతర ముఖ్యమైన నూనెలతో కూడా కలపవచ్చు.

5) మస్టర్డ్ ఆయిల్

సీజన్ ఏదైనప్పటికీ, ఆవాల నూనె మసాజ్ మీ మనస్సును రిలాక్స్ చేస్తుంది మరియు ఒత్తిడి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

ఇది రక్త ప్రసరణను పెంచుతుంది, ఇది మూలాలకు పోషణను ప్రవహిస్తుంది. ఇది కాకుండా, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాల కారణంగా ఆవాల నూనె రుతుపవనాలకు కూడా సరైనది.



## సిసి రోడ్డును ఆక్రమించి ప్లాట్ పామ్ నిర్మించుకుంటున్న నిర్వాసితులు

**ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్న ప్రయాణికులు**



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం పట్టణం లో కబ్జా ల కోరల్లో కూరుకుపోతుంది అనడానికి ఇదొక ఉదాహరణ చెప్పొచ్చు. పట్టణం లోని ఈదరపల్లి గణపతి సెంటర్ నుండి హనుమన్ థియేటర్ దాకా వున్న సీసీ రోడ్డును ఎవరిష్టం వచ్చినట్టు వారు రోడ్డు మీద ప్లాట్ఫామ్ కట్టించేస్తున్నారు. అటు వెళ్లే వారికి ఇటు వచ్చే వారికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. స్కూల్ సమయాలలో ఈ రోడ్డు చాలా రద్దీగా ఉంటుంది. ఇదే దారిలో రోజూ కలెక్టర్ వెళుతూ ఉంటారు. ఇదే దారిలో ఇద్దరు వార్డు మెంబర్లు ఇల్లులు ఉన్నాయి. గణపతి థియేటర్ వద్ద నుంచి సత్తెమ్మ తల్లి గుడి దాకా రోడ్డు కి ఇరుపక్కల ఆటోలు, బడ్డీలు, పాత ఇనుప కొట్టు సామాగ్రి రోడ్డు మీదే దర్శనం ఇస్తాయి. ఇదే దారిలో అధికారులు నాయకులు వెళ్తూ ఉన్నా గానీ వారు చూసి చూడలేనట్టు వదిలేస్తున్నారు. ఇవి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారింది అని స్థానికులు అంటున్నారు. దానికి తగ్గట్టు ఇదే రోడ్డు లో ఒక థియేటర్ సైకిల్ స్టాండ్ వారు దౌర్జన్యంగా గ్రామం గోడ పగలగొట్టి ట్రాఫిక్ ను ఇటు మళ్ళించారు. దానివల్ల థియేటర్ లో సినిమా వదిలే టైమ్ కి వచ్చి గణపతి థియేటర్ సెంటర్లో ట్రాఫిక్ జామ్ ఐపోతుంది అని స్థానికులు అంటున్నారు.స్కూల్ కి వెళ్లే పిల్లలకి, ఇటు వెళ్లే మూడు గ్రామాలకు ప్రజలకి ఈ విషయం చాలా ఇబ్బందికరంగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటే బాగుంటుంది అని గ్రామస్తులు కోరుచున్నారు.

## సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు లాభసాటి కలుగ చేసేలా కృషి చెయ్యాలి

**- కలెక్టర్ ప్రశాంతి**





రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:రైతులను శాస్త్రీయ వ్యవసాయ సాగు విధానం దిశలో ప్రకృతి వ్యవసాయం చేపట్టేలా తీర్చిదిద్దడమే కాకుండా, వారు పండించే పంటలకు తగిన ధరలు కలుగ చేసేలా కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2024-25 సంవత్సరంలో పొలంబడి, (గుడ్ అగ్రికల్చర్ ప్రొడక్ట్స్) సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ పై వ్యవసాయ అధికారులకి నిర్వహించిన జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో ప్రకృతి వ్యవసాయానికి తగిన ప్రాధాన్యత కల్పిస్తూ, రైతులు ఆధునిక పద్ధతులు ఆచరించేలా చేయడం, పొలంబడి కార్యక్రమాలను గ్రామం ఒక యూనిట్ గా చేపట్టాలల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియలో వ్యవసాయ అధికారులు పాత్ర కీలకం అన్నారు. రైతులను మార్కెటింగు వర్గాలను భాగస్వామ్యం చేసి, మనందరి కార్యక్రమం అనే దృక్పథం కలుగ చేసినట్లైతే అనుకున్న ఫలితాలు సాధించడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ లక్ష్యంతో రైతును అన్నదాతలకు తగిన ప్రోత్సాహం మద్దతు ఇవ్వడం ద్వారా ఆరోగ్య దాతలుగా మార్చడం సాధ్యం అవుతుందని ప్రశాంతి తెలిపారు. మంచి వ్యవసాయ ఉత్పత్తి ని ప్రోత్సహించి తగిన గుర్తింపు తీసుకొని రావడంలో అధికార ధోరణి లో కాకుండా రైతుల, సామాజిక కోణంలో ప్రోత్సాహం అందించి వారిని భాగస్వామ్యం చెయ్యాలని కోరారు.

నేడు ఆధునిక పోకడలను దృష్టిలో పెట్టుకొని, పొలం బడులు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ , మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు రైతులకు అందుబాటులోకి తీసుకొని రావడం వ్యవసాయ అధికారుల యొక్క కర్తవ్యం అని స్పష్టం చేశారు. సూచనలు, సలహాలిస్తు, తక్కువ ఖర్చుతో మేలైన వరి వంగడాలను షాపు చేసే విధంగా రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం విధానంలో జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రయోజనకరంగా చేకూరుతుందన్నారు. వినియోగదారునికి మరియు రైతుకు కూడా లాభంతో పాటుగా ఉండేలా సంబంధిత ఏజెన్సీ లని భాగస్వామ్యం చేయాలన్నారు. గాప్ ద్వారా ధృవీకరించబడని ఉత్పత్తులకు తగిన మార్కెటింగు సౌకర్యం కల్పించడం లో ఎఫ్ పి వో ల భాగస్వామ్యం తప్పనిసరి అని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు మాట్లాడుతూ, గతేడాది జిల్లాలో కేవలం ఒక్క %స్తుఙజూ% (గాప్) పొలంబడి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మంచి వ్యవసాయ పద్ధతులను అభ్యసించే దిశగా మరింత మంది రైతులను ప్రేరేపించి, ఆదర్శవంతమైన రైతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేసేలా క్షేత్ర స్థాయిలోనీ వ్యవసాయ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ సాగు విధానంలో అదనపు ఆదాయాన్ని కల్పించేలా అంతర్ పంటలు, అనుసంధానం సాగు పద్ధతుల దిశగా ఆలోచనలు చేపట్టాలని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిగా మాధవరావు, డివిజనల్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు మాస్టర్ శిక్షకులు కె.కమల్ రాజు, ఎ. బీమా రాజు, తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా పై దృష్టి పెట్టండి:

**ఎంపిడిఓ కృష్ణ మోహన్**



అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ : ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు కు ఎంపిడిఓ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా గ్రామాల్లో పంచాయతీ రాజ్ ఆస్తులు కు వాటిల్లిన నష్టం పై నివేదిక ఇవ్వాలన్నారగ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టి మురుగు కాలువలు లో ఆయిల్ బాల్స్ వేయడం, ఫ్యాగింగ్ , దోమల మందు స్ప్రే చేయడం , చెత్త కుప్పలు తొలగింపు, త్రాగునీటి ట్యాంక్ లు, సంప్ లు శుభ్రం చేయడం వంటివి చేయాలని ఆదేశించారు ఆగస్టు 1 న పెన్షన్లు పంపిణీ కి సమాయత్తం కావాలని ఇంటి వద్దే లబ్ధి దారులకు పెన్షన్లు సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని తెలిపారుఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఓ బి లక్ష్మణ రావు, ఈఓ ఆర్డీ ఎన్ వి సత్యనారాయణ, కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారయణ, శ్రీనివాస్, రామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నాంఅనంతరం వరద ముంపుకు గురయిన బోడ సకుర్రు పల్లిపాలెం సందర్శించి దోమల నివారణకు ఆయిల్ బాల్స్ నిలువ నీటిలో వేయించడం జరిగింది

## భారత సైనికులు వీరోచిత పోరాటాల గూర్చి భవిష్యత్తు తరాలను అవగాహన కల్పించాలి

**- ప్రిన్సిపాల్ రోజా కుమారి**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక రవీంద్ర భారతి స్కూల్, బాలాజీపేట బ్రాంచ్ నందు ప్రిన్సిపాల్ రోజా కుమారి, ఫ్యాకల్టీ ఎం పీ సమ్య ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ సంధర్భంగా ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకుంటాము, 1999లో పాకిస్తాన్‌పై జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత విజయాన్ని స్మరిస్తుంది. ఈ ముఖ్యమైన రోజు, కార్గిల్ ప్రాంతంలో





పాకిస్తానీ దళాలు ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి పొందేందుకు పోరాడిన భారత సైనికుల సహసోపేతమైన మరియు త్యాగాలను గౌరవిస్తుంది. మే నుండి జూలై 1999 వరకు కొనసాగిన ఈ ఘర్షణను ఆపరేషన్ విజయ్ గా కూడా పిలుస్తాము, ఇది భారతదేశం వ్యూహాత్మక పర్వత శిఖరాలను విజయవంతంగా తిరిగి పొందటంతో ముగిసింది. కార్గిల్ విజయ్ దివాస్, భారత సాయుధ దళాల ధైర్యం మరియు స్థైర్యానికి స్మారకంగా నిలిచి, వీరుల త్యాగాలను స్మరించేందుకు మరియు వారి భారత సైనికులు వీరోచిత సహస పోరాటాల గూర్చి భవిష్యత్తు తరాలను అవగాహన కలిగించేందుకు

## హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపాలి

**రోడ్డు ప్రమాదాల నివారణ" పై అవగాహన కార్యక్రమాలు**
**- ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**
**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు**



–రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:శుక్రవారం సాయంత్రం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు కి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు,"రోడ్డు ప్రమాదాల నివారణ" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. అతి వేగం ప్రమాదకరమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరు వాహనాలు నడపరాదని హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని, చట్టరిత్య నేరం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. రైల్వే స్టేషన్ అనౌన్స్మెంట్ ద్వారా ప్రయాణికులను జాగృతి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అభిరామ్, ఎస్.ఐ ఆర్ పి ఎఫ్, సి. విశ్వ నాథ్,పారా లీగల్ వాలంటీర్లు,కె.పెద్దిరాజు, జె. పాండవులు,వై వెంకటేశ్వరరావు, పాలూరి శ్రీనివాస్, పి.ప్రశాంతి, వసంత రాయుడు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం సిబ్బంది ,పారా లీగల్ వాలంటీర్లు,రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీ..





అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ అధ్యక్షతన కార్గిల్ విజయోత్సవ సభ మరియు ర్యాలీ అమలాపురం గడియార స్తంభం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాజపా జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు పాల్గొని కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాలు అయ్యిందని ఆ పోరాట స్ఫూర్తిని మనము భవిష్యత్ తరాలు మర్చిపోరాదని దేశం కోసం యువత మరింత ఆలోచించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. అనంతరం విశిష్ట అతిథిగా భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీవేమా పాల్గొని కార్గిల్ యుద్ధ యదార్థ సంఘటనలు సైనికులు యొక్క వీరోచిత పోరాటాలు తెలియజేశారు. మాజీ సైనికులు డి ఎన్ మూర్తి,ఎం లక్ష్మణరావు, ఎం సత్యనారాయణ,జె త్రిమూర్తులు లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, ఇళ్ళ వెంకటేశ్వరరావు, గనిశెట్టి వెంకటేశ్వరరావు, చీకరమెల్లి శ్రీనివాసరావు జిల్లా ఉపాధ్యక్షులు దూరి రాజేష్, చెరుకూరి గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు ఆర్వి నాయుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసిన పనింద్ర, గనిశెట్టి అరవింద్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పొనుగుపాటి శ్రీనివాసరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలకమర్రి కస్తూరి, రాష్ట్ర కార్యదర్శి ఆకుమర్తి బేబీ రాణి, రాష్ట్ర నారీ శక్తి కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ కో కన్వీనర్ పసుపులేటి మహాలక్ష్మిరావు, యువ మోర్చా జిల్లా నాయకులు జగతా శాంతి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పాలిక రమణ, బుద్ధవరపు రాజు, గుర్రాల కృష్ణకుమారి, గణాల సాయి, మహిళా మోర్చా జిల్లా నాయకులు మోకా ఆదిలక్ష్మి, దొంగ భవాని, భాజపా అసెంబ్లీ కన్వీనర్లు, కో కన్వీనర్లు మరియు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు..

## బాలకార్మికులతో పనిచేయిస్తున్న ఇటుకబట్టి యజమానికి 20వేల జరిమానా...



మండపేట టౌన్ రిపోర్టర్ స్వామి... బాలకార్మికులతో పనిచేయిస్తున్న ఇటుకబట్టి యజమానికి 20వేల జరిమానా విధించినట్లు మండపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శివనాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన లేబర్ ఆఫీసర్ మాట్లాడుతూ ఆలమూరు మండలం మూలస్థానం గ్రామంలోని ఇటుకబట్టి లో 18 సంవత్సరాలలోపు బాలలతో పనిచేయిస్తుండడంతో ఇటుకబట్టి యజమానిపై బాల కార్మికుల నిర్మూలన, క్రమ బద్ధీకరణ చట్టం 1986 ననుసరించి కేసు నమోదు చేసి ఆలమూరు కోర్టుకు తరలించగా ఆలమూరు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయస్థానం న్యాయమూర్తి విచారణ జరిపి రూ. 20 వేల జరిమానా విధించినట్లు నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్ట ప్రకారం 50 వేల వరకు జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించే అవకాశం వుందని కావున ఫ్యాక్టరీ యాజమాన్యం, వ్యాపార సంస్థల యజమానులు 18 సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు.


## గాజుల అలంకరణలో శ్రీదేవి అమ్మవారు.



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్
కోనసీమ జిల్లా అమలాపురం.ఆషాఢ మాసం మూడవ శుక్రవారాన్ని పురస్కరించుకుని అమలాపురం దేవి మార్కెట్ నందు గల శ్రీదేవి అమ్మవారికి తెల్లవారుజామున అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా 20 వేల రంగురంగుల గాజులతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ఉదయం 6గంటల నుండి 'గాజుల గౌరి' దేవిగా శ్రీదేవి అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ముఖ్యంగా స్త్రీలు సౌభాగ్యంగా భావించే గాజులతో అమ్మవారిని అలంకరించడంతో మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## హైకోర్టు ధర్మాసనం ఆదేశాలను మైనింగ్ అధికారులు పాటించాలి

**- క్వారీ గోతులను పూడ్చాలి - ప్రజల ప్రాణాలు కాపాడాలి**
**- ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మాజీ స్టేట్ డైరెక్టర్ కానుబోయిన సాగర్ డిమాండ్**





రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ ఇప్పటికైనా క్వారీ గోతులను పూర్తిగా పూడ్చి, ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ కాను బోయిన సాగర్ కోరారు. క్వారీ గోతులు పూడ్చాలంటూ స్టాడింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు వేసిన 2013 పిల్ పై ఎపి హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన డైరెక్షన్స్ ఆదేశాలను మైనింగ్ అధికారులు తక్షణమే పాటించాలని ఆయన కోరారు.సంబంధిత క్వారీ ఏరియా స్థలంలో శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడుతూ ఇంచుమించుగా చుట్టుపక్క ప్రాంత ప్రజలు 20 నుంచి 30 వేల మంది దాకా నివాసితులుగా ఉన్నారని, దీని నిమిత్తం ప్రజల రక్షణ కొరకు క్వారీ గోతులను పూడ్చాలని ఎప్పటి నుంచో బర్రె కొండబాబు ఆందోళన చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ ప్రాంతంలో ఉండే పేదప్రజలు ఎక్కడెక్కడో పనులు చేసుకుని అర్ధరాత్రి వేళ ఇళ్లకు చేరేటప్పుడు సరిగ్గా కన్పించకపోవడంతో క్వారీ గోతుల్లో ప్రమాదవశాత్తూ పడి మరణించారని, అలాగే పిల్లలు కూడా ఆడుకుంటూ క్వారీ గోతుల్లో ప్రదవశాత్తూ పడి ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. అందుకే కొండబాబు నిరాహార దీక్షలు చేసారని, అధికారులు, ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీతో దీక్ష విరమించడం, ఆతర్వాత క్వారీ ఓనర్లు కొంత ఏరియా పూడ్పించడం జరిగిందని అయితే ఇంకా కొంతప్రాంతం ఉండిపోయిందని ఆయన అన్నారు. 2013లో హైకోర్టులో వేసిన పిల్ పై హైకోర్టు ధర్మాసనం విచారణ జరిపి, సీనియర్ న్యాయవాది శ్రీనివాస మూర్తి ని , అమికస్ క్యూరీ గా నియమించి మైనింగ్ అధికారుల ద్వారా క్వారీ గోతులు పూడ్పించాలని,తద్వారా పూర్తిస్థాయి కమిషన్ నివేదిక ఇవ్వాలని ఆదేశించడం హర్షణీయమని కానుబోయిన సాగర్ పేర్కొన్నారు. ఈ ఆదేశాలను మైనింగ్ అధికారులు పాటించాలని ఆయన కోరారు. ప్రజల ప్రాణాలు కాపాడుకోడానికి బర్రె కొండబాబు చేసిన కృషికి స్థానిక ప్రజలు అండగా వుండాలని ,పార్టీలకతీతంగా అందరూ కదిలి రావాలనీ ,ఈరోజు భారతీయులందరూ గర్వించదగ్గరోజని ఆనాడు కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ మీద యుద్ధం చేసి విజయం సాధించిన రోజు , ఈరోజు ప్రజల ప్రాణాల కాపాడడం కోసం క్వారీలో గుంతలు పూడ్చాలి అని బర్రె కొండబాబు చేసిన ( న్యాయస్థానంలో వేసిన పిల్) యుద్ధంగా కొనయాడుతూకానుబోయిన సాగర్ తెలియజేశారు. ఆయనతో 49 వార్డ్ యూత్ లీడర్స్ గారా చంటి, శివకోటిరాజు ,బూర్తి సత్యనారాయణ ఉన్నారు వీరందరూ రాష్ట్ర హైకోర్టు స్పందించినందుకు పేదల విజయంగా సంతోషం వ్యక్తం చేశారు

## టైక్వాండో విజేతలకు అభినందనలు తెలిపిన ఎస్ఐ కె చిరంజీవి



అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ ) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టైక్వాండోవిజేతలకు ఎస్ ఐ కె చిరంజీవి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానిక అంబాజీపేట జడ్పీ హైస్కూల్లో టైక్వాండో కోచ్ పి త్రిమూర్తులు ఆధ్వర్యంలో కాకినాడ స్టేడియంలో జరిగిన పోటీలకు విజేతలకు శుక్రవారం అంబాజీపేట ఎస్సై కే విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వచ్చేనెల జరుగుతున పోటీలకు వచ్చేనెల 2,3,4 తేదీల్లో రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థు లను మరిన్ని మెడల్స్ సాధించాలని ఎస్ఐ చిరంజీవి టైక్వాండో విద్యార్థిని విద్యార్థులను , ప్రత్యేకంగా శిక్షణ శిక్ ఇస్తున్న కోచ్ పితాని త్రిమూర్తులను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రతీ ఒక్కరిలో జాగృతి కలుగ చెయ్యడం తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం

**- స్కూల్స్ లో నూరుశాతం చేరికలు లక్ష్యం సాధించాలి**
**- ఆకస్మిక తనిఖీలు పర్యవేక్షణా ద్వారా జవాబుదారీతనం పెంచడం సాధ్యం**
**-సోమవారం నుంచి స్కూల్స్ తనిఖీలు నిర్వహిస్తా ..**
**- కలెక్టర్ పి. ప్రశాంతి**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:పర్యవేక్షణ విధానం ,అప్రమత్తత తో వ్యవహరించడం ద్వారా పాఠశాలల్లో విద్యా బోధన విధానాన్ని,నిర్వహణా సామర్థ్యం గణనీయంగా పెంచడానికి ఆస్కారం ఉందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో పాఠశాల విద్యా పై విద్యా శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులు,నిర్వహణా సామర్థ్యం పై సరైన పర్యవేక్షణ ఉంచడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించగలం అని పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు, స్కూల్స్ నిర్వహణా, మధ్యాహ్న భోజన పథకం అమలు, డ్రాప్ ఔట్స్ లేకుండా 100 శాతం చేర్పికలు, నాడు నేడు పనులు పురోగతి పై తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ స్కూల్స్ లో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎస్ ఓ పీ (సమాన ప్రక్రియ పద్ధతి) తప్పనిసరిగా అమలు చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించే అధికారులు విధి నిర్వహణా విషయంలో ఉపాధ్యాయులను జాగృతి పరచాలన్నారు. మండల విద్యా అధికారులు క్షేత్ర స్థాయిలో స్కూల్స్ తనిఖీల విషయములో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, హాజరు శాతం, హాజరైన విద్యార్థులు సంఖ్య తో బేరీజు వేసుకుని, ఆమేరకు నివేదిక తయారు చేయాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన తనిఖీల్లో గుర్తించిన లోటుపాట్లు, వాటినీ అధిగమించే క్రమంలో తీసుకున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు కేవలం మొక్కు బడికి పరిమితం కారాదని స్పష్టం చేశారు. “ఇకో - క్లబ్” య్నొక్క ముఖ్య ఉద్దేశ్యం చెట్లు నాటడం తో సరిపోదని, వాతావరణ సమతుల్యత ను కాపాడడం లో మొక్కలు నాటడం ద్వారా ఒనగూరే ప్రయోజనం పై విద్యార్థుల్లో అవగాహనా పెంచడం అని కలెక్టర్ పి. ప్రశాంతి తెలియ చేసారు. నాటిన చెట్ల పరిరక్షణ యొక్క ప్రయోజనం పై అవగాహన కల్పించడం వలన వాటి పరిరక్షణ బాధ్యతలు స్వచ్ఛందంగా చేపట్టడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారుఎయిడెడ్ స్కూల్స్ లలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడం పై స్కూల్స్ వారీగా సమగ్ర నివేదిక అందచేయాలని ఆదేశించారు. పీ ఎం శ్రీ, నాడు నేడు పనులు , పాఠశాలల నిర్వహణ, విద్యార్థులు హాజరు, కిట్స్ పంపిణీ, మధ్యాహ్న భోజనం అమలు తీరు, స్కూల్స్ లో పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, క్షేత్ర స్థాయి తనిఖీల్లో అధికారులు గుర్తించిన రిమార్కులు, ల్యాబ్స్ నిర్వహణా వొకేషనల్ విద్యా , భవిత స్కూల్స్, త్రాగునీరు , టాయిలెట్స్ నిర్వహణా తదితర అంశాలకి చెంది సోమవారం నుంచి క్షేత్ర స్థాయి లో తనిఖీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆకస్మిక తనిఖీలు ద్వారా ప్రధానోపాధ్యాయు లని , ఉపాధ్యాయులను జాగృతి పరచడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా విద్య శాఖల అధికారులు వారి పర్యటన సంధర్భంలో అనుసరించాల్సిన వైఖరి పై కలెక్టర్ వివరించారు. త్వరలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఆ మేరకు అవగాహన పెంచాలన్నారు. విధుల పట్ల ఏ ఒక్క ఉపాధ్యాయుడు నిర్లక్ష్య ధోరణిగా ఉండరాదని ఆ మేరకు వారిలో అవగాహన పెంచాలని తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలను సరి చేయించేందుకు తగిన సూచనలు చేయాల్సి ఉందన్నారు. పాఠశాల అందించిన సాంకేతిక పరికరాలు, ట్యాబ్స్ లు వినియోగించడం ఉపాధ్యాయుల బాధ్యతా గా పేర్కొన్నారుఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు, ఎస్ఎస్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సుభాషిణి, ఇతర విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ కిడ్స్ మీటీరియల్ పంపిణీ..



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలనీ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం, అయినవిల్లి మండలం ముక్తేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో స్టూడెంట్ కిడ్స్ మీటీరియల్ పంపిణీ చేసిన వారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు జెడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు ఎంపీపీ మట్టపర్తి విజయలక్ష్మి పండుగ మండల పార్టీ అధ్యక్షులు కుడుపూడి విద్యాసాగర్ సర్పంచ్ కుడిపూడి శాంతావతి ఎంపీటీసీ యాడ్ల కిరణ్ బాబు విద్యా కమిటీ చైర్మన్ రమణతి నాగేశ్వరరావు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేతన్ గర్గ్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: నగరపాలక సంస్థ కార్యాలయం ఛాంబర్ నందు మున్సిపల్ అదనపు కమిషనర్ పి.ఎం సత్యవేణి వద్దనుండి పదవి బాధ్యతలు చేపట్టినారు. గతంలో ఆయన అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేస్తూ, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై రావడం జరిగింది. రాజస్థాన్ కి చెందిన కార్గ్ 2018 ఐ ఎ ఎస్ అధికారి గా ఎంపికవ్వడం జరిగింది. సహాయ కలెక్టర్ ట్రైనీ కలెక్టర్ గా 17.7.2019 నుంచి ది.7.8.2020 వరకు విజయనగరం లో పనిచెయ్యడం జరిగింది. తదుపరి సబ్ కలెక్టరు గా రాజంపేట లో ది.10.8.2020 నుంచి ది.24.1.2022 పను చేశారు. ఉమ్మడి అనంత పురం జాయింట్ కలెక్టర్ గా ది.24.1.2022 నుంచి ది.4.4.2022 వరకు, తిరిగి అనంతపురం జాయింట్ కలెక్టర్ గా ది.4.4.2022 నుంచి ది.22.7.2024 గా పనిచేసినారు.ఈ సందర్భంగా అదనపు కమీషనర్ పి ఎం సత్యవేణి, సూపర్నెంట్ ఇంజనీర్ జి పాండురంగారావు,సిటీ ప్లానింగ్ ఆఫీసర్ జివిఎస్ఎన్ మూర్తి ,వెంకట రమణ ,ఇతర అధికారులు, మునిసిపల్ సిబ్బంది అభినందనలు తెలియ చేసారు

# పోలవరం పై కేంద్రం కమిషన్ వేయ్యాలి

**- మాజీ ఎంపి జీ.వి హర్షకుమార్**



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:పోలవారం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని పార్లమెంట్ మాజీ సభ్యులు జివి హర్షకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక లూథర్‌గిరిలో ఉన్న రాజీవ్ గాంధీ విద్యాసంస్థల సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హర్షకుమార్ మాట్లాడుతూ ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎలా చేయాలన్న దానిపైనే ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేసారే తప్ప గతంలో జరిగిన అక్రమాలకు సంబంధించిన విషయాలు వెల్లడించలేదన్నారు. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుని పోవడానికి కారణం చంద్రబాబే అని ఆరోపించారు. 2008%-%09లో పోలవరం ప్రజెక్టు నిర్మాణం చేపట్టినప్పుడు శీనయ్య అండ్ కంపెనీ చెప్పినట్టుగా ఇప్పటికైనా డబుల్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేసి ఈ ప్రాజెక్టు వల్ల భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో అవినీతి,అక్రమాలను వెలికి తీసి నష్టాన్ని బాధ్యుల నుండి కట్టించాలని, అలాగే ప్రాజెక్టులో లోపాలను సరిదిద్ది, సక్రమంగా నిబంధనలు పాటిస్తూ నిర్మాణం చేపట్టాలని, అప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం కుదరదని స్పష్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే దీనిపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును ఏటిఎంలాగా వాడుకున్నాయే తప్ప చిత్తశుద్ధితో పనిచేయాలేదన్నారు. ప్రాజెక్టు పూర్తి అయిపోయే దశలో ఇప్పుడు మళ్లీ మొదట్నుంచి ప్రాజెక్టు నిర్మాణం చేయాల్సి వచ్చిందని, కోట్ల రూపాయలు రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లిపోయాయని ధ్వజమెత్తారు. అసలు గైడ్ బండ్ అవసరమే లేదని రూ.82 కోట్లు దానికి ఎందుకు వ్యయం చేసారో అర్థం కావడం లేదన్నారు. భూకంపం జోన్‌లో ఉన్న పోలవరం ప్రాజెక్టుకు డబుల్ డయాఫ్రం వాల్ కడితేనే ఉభయగోదావరి జిల్లాలు సురక్షితం అన్నారు. ముంద్రా, విశాఖ పోర్టుల్లో పట్టుబడిన మాదక ద్రవ్యాలపై సిబిఐ కేసు నమోద్కొందని, ప్రధాని మోదీకి ఈ వ్యవహారంతో సంబంధం లేకపోతే విచారణ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ అంశంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. మాదకద్రవ్యాల వ్యహారం నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. ఢల్లీ వీధుల్లో మాజీ సిఎం జగన్ డ్రామాను రక్తి కట్టించారని, ఆయనకంటే పెద్ద నటుడు ఎవరు లేరని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో ప్రజాస్వామ్యానికి జరిగినంత నష్టం ఇంకెవరి పాలనలో జరగలేదన్నారు. అనేక మంది దళితులపై దాడులు జరిగాయని గుర్తుచేశారు. ఒక మాజీ ఎంపిగా ఉన్న తనపైనే ఏ కేసులు లేకుండా 48రోజులు జైల్లో ఉంచారన్నారు. చంద్రబాబు పాలనలతో తనపై 11 కేసులు పెట్టడమే కాకుండా, అనేక సార్లు గృహ అరెస్టు చేశారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు ఇచ్చినట్లుగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి మరీ కృతజ్ఞతలు తెలిపారని, అయితే కేంద్రం ఇచ్చింది కేవలం అప్పు మాత్రమే అన్నారు. చంద్రబాబు, పవన్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అడగకపోవడం దారుణమని మండిపడ్డారు


# ఓడలరేవు హైస్కూల్ లో విద్యా కానుక కిట్లు పంపిణీ

**సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ చేతులు మీదగా కిట్లు అందజేత:**



అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :అల్లవరం మండలం ఓడలరేవు గ్రామపంచాయతీ పరిధిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సీతారామ్ అధ్యక్షతన విద్యార్థులకు విద్యా కానుక కిట్లను గ్రామ సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం అనేక విధాలుగా సహాయం పడుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతీ సంవత్సరం విద్యార్థుల కు ఓఎన్జిసి అందించే సైకిల్ లు ఈ సంవత్సరం ఎన్ని అవసరం అవుతాయో తమకు చెప్పాలని వాటి అన్నిటిని విద్యార్థుల కు అందించే విధంగా కూటమి నాయకులు తో కలిసి ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు పాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓడలరేవు స్కూల్ మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చారని, అలాగే మన ఊరు మన స్కూల్ లో చదువుకున్న విద్యార్థులు మంచి మంచి పొజిషన్లో ఉన్నారని అన్నారు.తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్స్ కి పంపించకుండా ఎవరో మాటలు వింటూ ప్రైవేట్ స్కూల్స్ కి పంపిస్తున్నారని దానివలన ప్రభుత్వ బడులు కనుమరుగు అవుతున్నాయని, మంచి సబ్జెక్టు ఉన్న టీచర్స్ ప్రభుత్వ స్కూల్స్ లో మాత్రమే ఉంటారని, తల్లి తండ్రులు, గ్రామ నాయకులు ఈ విషయం పై ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్స్ కి పంపించి అభివృద్ధి చేయాలని కోరారు.మాజీ సర్పంచ్ కొల్లు విష్ణుమూర్తి మాట్లాడుతూ కూటమి నాయకులు మన స్కూల్ అభివృద్ధి కి ఎప్పుడు అందగా ఉంటామని, విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు . మాజీ ఎస్ ఎం సి పినపోతు రామకృష్ణ మాట్లాడుతూ గతంలో మన విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి లో మంచి మార్కులు తెచ్చుకున్నారు అంటే వాళ్ళు చాలా కష్టపడ్డారని,అలాగే ఉపాధ్యాయులు బాగా చెప్పుతున్నారని తెలిపారు. తన కుమార్తే కు ఐ ఐ ఐ టి లో సీటు రావడమే కాకుండా తన కుమార్తే ను తనను ను అక్కడకి వెళ్ళినప్పుడు గౌరవ ప్రదంగా ఆహ్వానించారని,అలాగే ఇప్పుడు ఉన్న విదర్థిని విద్యార్థులు అందరూ కష్టపడి బాగా చదివి మన ఊరికి, స్కూల్ కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ ఉమామహేశ్వరరావు,మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లు విష్ణు మూర్తి ,మాజీ ఎంపీటీసీ మధుర కుమారస్వామి, ఎస్ ఎం సి చిలకలపూడి బేబీసూరిబాబు ,కూటమి నాయకులు పినపోతు రామకృష్ణ,రేకాడి శేషగిరి,ఇల్లింగి శ్రీను, లెనిన్ బాబు, వెంకటరామారావు, కొల్లు త్రిమూర్తులు,మందపాటి రామకృష్ణ, కానుమోను రామ్ కుమార్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 29న జాతీయ అల్లూరి సంఘం ఆత్మీయ సదస్సు



- రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి అభినందన సత్కారం

అడ్డతీగల,విశ్వం వాయిస్ న్యూస్: జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం రంపచోడవరం డివిజన్ శాఖ 'ఆత్మీయ సదస్సు' రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన మిరియాల శిరీషాదేవికి అభినందన సత్కారం ఈనెల 29వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు అడ్డతీగల మండలం 'పైడిపుట్ట' గ్రామంలో అల్లూరి సీతారామరాజు రచ్చబండ వద్ద జరుగుతుందని రంపచోడవరం డివిజన్ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షులు చోడిశెట్టి సుబ్బారావు, జాతీయ సంఘం కార్యదర్శి రామన శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగే సభకు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథులుగా రంపచోడవరం మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి,చిన్నం బాబు రమేష్ పాల్గొంటారని ప్రజలంతా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



: శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసినవిద్యా సామగ్రి ఉపకరణాలను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రధాన ఉపాధ్యాయురాలు ఇ.రాజ్యలక్ష్మి, మండల పరిషత్తు ప్రైమరీ స్కూల్-1 ప్రదాన ఉపాధ్యాయులు వి.విజయ లాజారస్ ఆధ్వర్యంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కందా శ్రీనివాసు, మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల 1 పేరెంట్స్ కమిటీ చైర్మన్ బత్తిన అరుణ అధ్యక్షతన నిర్వహించిన ఓ కార్యక్రమంలో కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, గ్రామ ఉపసర్పంచ్ పంపన సూర్యచంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరై ఈ కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎన్.డి.ఏ. కూటమి ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భావి భారత పౌరులైన విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలనే ఉద్దేశంతో సకాలంలో కిట్సును పంపిణీ చేసిందని, ప్రతి విద్యార్థిని విద్యార్థి చక్కగా చదువుపై దృష్టి పెట్టి ప్రతిభతో ఉన్నత చదువులు చదవాలని, ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నందున ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సభ్యులు వెలుగుల సతీష్, గొల్లపల్లి గంగ ఈశ్వరుడు, గ్రామ జనసేన నాయకులు, జన సైనికులు, తెలుగుదేశం నాయకులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రాజమండ్రిలో ప్రగడ కోటయ్య విగ్రహం ఏర్పాటుచేస్తాం

**యునైటెడ్ వీవర్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా కోటయ్య 109వ జయంతి**



-రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:వీవర్స్ ఉన్నతికి పాటుపడిన రాజ్యసభ మాజీ సభ్యుడు ప్రగడ కోటయ్య విగ్రహం త్వరలో రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ప్రతినిధులు వెల్లడించారు.తూర్పుగోదావరి జిల్లా పద్మశాలీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇమంది కన్నారావు, యువజన విభాగం అధ్యక్షుడు తీడ ఆది దుర్గా ప్రసాద్ (ఆదిబాబు)ఫ్రంట్ రాజమండ్రిశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తుమ్మలావ భావనారుషి ఆలయ ప్రాంగణంలో ప్రగడ కోటయ్య 109 వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కోటయ్య విగ్రహస్థాపనకు అవసరమైన అనుమతి కోసం నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడాలనినిర్ణయించారు.ఇటీవల జరిగిన ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో డైరెక్టర్లుగా ఎన్నికైన సంఘీయులు యర్రమోతు ధర్మరాజు,కప్పల సూర్యప్రకాశరావుకు వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ శుభాభినందనలు తెలిపింది.కార్యక్రమంలో కె.కె.సంజీవరావు,పుత్సల రామకృష్ణ, తమ్మిశెట్టి ప్రసాద్,ఇమంది కన్నారావు,తీడ ఆది బాబు,చిదం నటరాజ్,నీలి కోటేశ్వరరావు,నీలం వీర వెంకట సత్యనారాయణ మాట్లాడారు.సమావేశంలో వానపల్లి వెంకటేశ్వరరావు,వానపల్లి రామకృష్ణ,కోటంశెట్టి కుమార్,పెంటపల్లి శ్రీనివాస్, నీలం గణపతి,ఇమంది బాబురావు,నీలి కిషోర్,తంగేటి నాగేశ్వరరావు,దొడ్డిపట్ల వెంకట సూర్యనారాయణ,బొజ్జా సన్యాసిరావు,తంగెళ్ళ శ్రీనివాసరావు,నీలి కోటేశ్వరరావు,బి.వెంకటేశ్వర రావు,శెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రామచంద్రపురం ఉపకేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయబడింది. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ విధానము ద్వారా మంచానికి పరిమితమైన రోగులనకు అత్యవసరమైన వైద్యం ఇంటివద్దనే అందించ బడుతున్నదని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎపిహెచ్సి ప్రధాన వైద్యాధికారి ఎన్. రాజు తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సలహా మేరకు నడుచుకోవాలని ఆయన కోరారు. వచ్చిన రోగులను పరీక్షించి తగిన మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఎన్ రాజు, ఎం ఎల్ హెచ్ పి రత్నకుమారి, ఏఎన్ఎం పద్మజ్యోతి, ఆశాలు లక్ష్మి వెంకటలక్ష్మి వీరలక్ష్మి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్లకార్డుల ప్రదర్శన!



పెదవాల్తేరు, :ఏపీ ఎస్ ఆర్ టీసీ ఉద్యోగు ల సమస్యల పరిష్కారం కోసం రీజనల్ కమిటీ పిలుపు నెరకు శుక్రవారం మద్దిలపాలెం డిపో వద్ద ప్ల కార్డులతో ప్రదర్శన నిర్వహించారు. డ్యూటీ చార్టులు కౌన్సిలింగ్ విధానం లో వేయాలని, గతంలో డిపిటిఒ అంగీకరించిన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో టిటిఐ ల వేధింపులు వెంటనే ఆపాలని, వాల్తేర్ డిపో నాయకులపై కక్ష సాధింపు చర్యలు ఆపాలని, జిల్లాలోని బస్సుల వెహికల్ కండిషన్ మెరుగు పరచాలని, కండక్టర్, డ్రైవర్ లకు టిఐఎం ల వలన కలుగు ఇబ్బందులను వెంటనే తొలగించాలని, విఎస్సి డిపో కండక్టర్ ఎంకెవిఎస్పి స్వామి పై వేధింపులు ఆపాలని, విఎస్సి డిపో కండక్టర్ పై దౌర్జన్యం చేసిన ఆర్ఇఎస్/విజెడ్ఎం స్క్వాడ్ జీప్ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని, గతంలో అంగీకరించిన విధంగా జిల్లాలో అన్ని గ్యారేజీ కార్మికులకు టూల్స్ స్పేర్స్ తక్షణమే ఇవ్వాలని, జిల్లాలో ఉన్న అన్ని రెస్ట్ రూములు తక్షణమే మెరుగుపరచాలని, మద్దిలపాలెం బస్ డిపో లో బస్సుల సంఖ్య పెంచాలని, అలాగే మద్దిలపాలెం డిపో నుండి కార్మికులకు ఇస్తున్న అక్రమ ట్రాన్ఫర్స్ ను తక్షణమే ఆపాలని, తదితర డిమాండ్లతో కూడిన ప్ల కార్డులను ప్రదర్శించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలపాలెం డిపో యూనియన్ అధ్యక్షుడు ఎం.ఈశ్వరరావు, కార్యదర్శి పాలపర్తి చిన్న, జోనల్ జాయింట్ సెక్రటరీ కెసిహెచ్ రావు, వైస్ ప్రెసిడెంట్లు కె.రాము, సి.ఎస్.రావు, అసిస్టెంట్ సెక్రటరీ పి.కె రాజు, శివాజీ, ట్రెజరర్ డిసిహెచ్ బాబు, డిపో కార్మికులు పాల్గొన్నారు

## నీటి సమృద్ధి గ్రామాలకు ప్రణాళిక



సామర్లకోట: నీటి సమస్యలు లేని గ్రామాలు తయారు చేయడానికి అధికారులు అందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని విస్తరణ శిక్షణ కేంద్రం (ఈటీసీ) ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్ అన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరిసీతారామరాజు, పార్వతీపురం మన్యం, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లోని వివిధ శాఖల అధికారులకు మూడు రోజుల శిక్షణను గురువారం ఆయన ప్రారంభించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధిస్తే అభివృద్ధి చేకూరుతుందని కేంద్ర ప్రభుత్వం చెప్పిందన్నారు. ఈ లక్ష్యాలలో భాగంగా మూడు రోజుల పాటు నీటివసతి కల్పన, పారిశుధ్యం మెరుగు పర్చడంపై శిక్షణ ఇస్తామని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి పేరుతో ప్రకృతి కలుషితం అయిందని తెలిపారు. దాంతో మానవాళికి ముంపు సమస్య ఏర్పడుతుందని భావించి కేంద్ర ప్రభుత్వ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను అమలు చేయడానికి నిర్ణయించిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఫ్యాకల్టీలు జీఎస్ శ్రీదేవి, పి. శ్రీనివాసరావు, వి.ప్రసాద్, వెంకటేశ్వర్లు, బి.ఆంజనేయులు, పద్మజ, నిహారికలు శిక్షణ నిర్వహించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్(ఎన్ఐఆర్‌డీ) శిక్షణ పరిశీలకులు నాగరాజు, ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలకు తరలిపోతున్న మట్టి



తొట్టంబేడ: మండలంలోని పూడి గ్రామా రెవిన్యూ సరిహద్దుల్లో ఎస్టి కాలనీ సమీపంలో ఉన్న పరమటి చేను పంట పొలాలలో మట్టిని పదుల సంఖ్యలో ట్రాక్టర్లలను ఒకేసారి పెట్టి ప్రోక్లైన్ సాయంతో మట్టిను శ్రీకాళహస్తి పట్టణ శివారుల ఉన్న ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. వాహనదారులు, విద్యార్థులు రోడ్డుపై రావాలంటే దుమ్ము దూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీని ఫలితంగా ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా చిన్నాభిన్నం అవుతున్నది. అధికారులు స్పందించి ఆర్ అండ్ బి రోడ్లను కాపాడవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## స్కీమ్స్ లో కళాశాల లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు




శ్రీకాళహస్తిఆంధ్ర పవర్ శ్రీకాళహస్తీశ్వర ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ ( స్కిమ్స్) కళాశాల నందు శుక్రవారం ఘనంగా ఫేర్వెల్ డే నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెంగళూరుకు చెందిన ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ మేనేజర్ నవీన్ కవల్, రిటైర్డ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రఘురామిరెడ్డి హాజరయ్యారు. కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి , ప్రిన్సిపాల్ డాక్టర్ గంధం గీతా దేవి, డైరెక్టర్ ఎ. కుమార్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి మాట్లాడుతూ... శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో పారిశ్రామి కీకరణ వేగవంతంగా జరుగుతుందని అందుకు అవసరమైన నైపుణ్య కలిగిన సిబ్బంది కొరత ఉందని, ఆ కొరత స్కిమ్స్ విద్యార్థులచే తీరబోతుందని తెలిపారు. కళాశాలలో జాతీయస్థాయి ట్రైనర్లచే ప్రతినెల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అందించబడతాయి అని తెలిపారు.24-25 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యా అర్హతతో ఇంటిగ్రేటెడ్ బి బి ఏ/ఎంబీఏ కోర్సును ప్రారంభించామని తెలిపారు.ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ మేనేజర్ నవీన్ కవల్ మాట్లాడుతూ... ఆధునిక ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను వాటిని పెంపొందిం చుకునే మార్గాలను వివరించారు.మిగిలిన వక్తలు ప్రసంగిస్తూ జీవితములో ఒత్తిడిని అధిగమించే మార్గాలను, సత్ప్రవర్తన క్రమశిక్షణ ప్రాధాన్యతలను వివరించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి.

# ఆగష్టు 2 నుంచి దివ్యాంగుల ఆవశ్య పరికరాల గుర్తింపు శిబిరాలు

శంఖవరం, విశ్వం వాయిస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పట్ల ఓ ప్రత్యేక పథకం అమలుకు నడుం బిగించింది. ఇప్పటికే వారికి అందిస్తున్న సామాజిక భద్రతా పథకం పింఛను మొత్తాన్ని రూ. 15,000 వరకూ పెంచిన ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల శారీరక వైకల్యాలను దృష్టిలో ఉంచుకుని వారు కూడా సకలాంగుల మాదిరిగా దైనందిన జీవితంలో ఒకరి భౌతిక సహాయం అవసరం లేకుండా వారి జీవన క్రియలను వారికి వారుగా స్వతహాగా నేరుగా నిర్వహించుకునేందుకు వారికి అవసరమైన ఉపకరణాలను కూడా అందించే ఆలోచనకు సర్కారు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని వికలాంగులకు నియోజకవర్గాల వారీగా ఆయా మండలాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించి వారి వైకల్యంనకు తగిన విధంగా అవసరమైన ఉపకరణాలను పొందే ఆవశ్యకతను తెలుసు కునేందుకు ప్రభుత్వం సంసిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల సీనియర్ సిటిజన్స్ అసిస్టెన్స్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలోని దివ్యాంగులకు ఆవశ్యక



పరికరాల గుర్తింపునకు నియోజక వర్గాల వారీగా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఈ నెల 25 న ప్రత్యేక ఉత్తర్వులను జారీచ ేశారు. ఆగష్టు 2 న పిఠాపురం నియోజకవర్గంలోని మండలాలకు పిఠాపురం రథాలపేటలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సామాజిక భవనంలోనూ, 3 వ తేదీన జగ్గంపేట నియోజకవర్గంలోని మండలాలకు జగ్గంపేట మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలోనూ, 4 న కాకినాడ నగర నియోజక వర్గంనకు కాకినాడ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ భవనంలోనూ, 6 న తుని నియోజకవర్గం మండలాలకు తుని నగర పాలక సంస్థ కార్యాలయంలోనూ, 7 న ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండలాలకు శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలోనూ, 8 న కాకినాడ గ్రామీణ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో కరప, పెదపూడి, కాకినాడ గ్రామీణ మండలాలకూ, 9 న పెద్దాపురం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో పెద్దాపురం, సామర్లకోట మండలాలకు ఈ ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ శిబిరాలకు హాజరయ్యే దివ్యాంగులు అందరూ తమ వెంట సదరం ధృవీకరణ పత్రాలు, యునిక్ డిజెబుల్డ్ ఐడెంటిటీ కార్డు విధిగా తీసుకు రావాలని శంఖవరం మండలం ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం.విజయ్ కుమార్ శు క్రవారం సాయంత్రం 4.45 నిమిషాలకు ఆయన కార్యాలయంలో "విశ్వం వాయిస్" విలేకరి జక్కల నాగసత్యనారాయణకు వివరించారు. మొదటి ఆరు శిబిరాలకు హాజరు కాలేకపోయిన దివ్యాంగులు చివరి సదస్సుకు హాజరయ్యే వెసులుబాటు ఉంది

# కత్తిపూడి సంపూర్ణ పారిశుధ్యం భేష్ ...

### బి జిల్లా ఆడిట్ అధికారి సురేష్ బాబు

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :కత్తిపూడి పంచాయితీ సంపూర్ణ పారిశుధ్యం బహు భేషుగ్గా ఉందని కాకినాడ జిల్లా ఆడిట్ అధికారి, శంఖవరం మండలం సంపూర్ణ పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక పరిశీలన అధికారి వై.సురేష్ బాబు ప్రశంసించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని వివిధ పంచాయతీల్లో రోజు వారీ నిర్వహిస్తున్న సంపూర్ణ పారిశుధ్య నిర్వహణా పనులను పరిశీలించేందుకు ప్రత్యేక అధికారి హోదాలో మండలంలోకెల్లా తొలిసారిగా ఆయన కత్తిపూడి పంచాయతీని శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆయన సందర్శించారు. స్థానిక సచివాలయం 3 పరిధిలోని ప్రధాన వీధుల్లోనూ, అలాగే సుబ్రహ్మణ్య స్వామి ఆలయం పరిసరాల ప్రాంతాల్లోని పారిశుధ్య నిర్వహణా పనులను మధ్యాహ్నం 11.30 గంటల వరకు ప్రత్యేక శ్రద్ధతో సాంతం పరిశీలించారు. ఆలయం సమీపంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు లోపల పరిశుభ్రం, క్లోరినేషన్ చేసిందీ లేనిదీ పరిశీలించారు. క్లోరినేషన్ తేదీని అప్పటి కప్పుడు రాయించారు. వాటర్ ట్యాంకుపై మూత ఉన్నప్పటికీ ట్యాంకుపైకి పెరిగిన చెట్టు కొమ్మలను నరికి వేయించారు. అలాగే ఒక మురుగు కాల్వను శుభ్రం చేయించాలని ఆదేశించడంతో గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి, కార్యదర్శులు మేడిబోయిన వీరబాబు, జట్లా శివరామకృష్ణ స్వయంగా దగ్గరుండి జెసిబి యంత్రంతో పరిశుభ్రం చేయించారు. మురుగు కాల్వలు, గుంటల్లోనూ, అలాగే ప్రజల గృహాల వద్ద ఖాళీ పాత్రల్లోనూ వాడుక, వర్షపు నీరు నిల్వ ఉండ కుండానూ, దోమలు పెరగకుండా చూడాలని, ఆదేశిస్తూ ఆమేరకు ప్రజలకు కూడా సంపూర్ణ పారిశుధ్యం పాటింపు ఉపయోగం, ఆవశ్యకత, జాగ్రత్తలపై వివరించాలని సూచించారు. స్థానిక వైఎస్సార్ విలేజ్ క్లీనిక్ సెంటరును పరిశీలించారు. స్వచ్ఛతా వారోత్సవాలు, డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ప్రచారంలో భాగంగా పంచాయితీ, వైద్య ఆరోగ్య, ప్రజారోగ్య సిబ్బంది నిర్వహించిన ప్రచార ర్యాలీలోనూ ప్రత్యేక అధికారి భాగస్వామి అయ్యారు. ఇంటింటి గృహస్థులకూ ఆయనే స్వయంగా ప్రచార



కరపత్రాలను పంచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సాయంత్రం 5.45 గఃటలకు ఆయన "విశ్వం వాయిస్" విలేకరి జక్కల నాగసత్యనారాయణతో ప్రత్యేకంగా చరవాణీలో మాట్లాడారు. కత్తిపూడి పంచాయితీలోని మూడు హచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న సంపూర్ణ పారిశుధ్య పనులు బహు బాగున్నాయి అన్నారు. కార్యదర్శులు ముగ్గురూ, ప్రజారోగ్య పారిశుధ్య సిబ్బంది అంతా కష్టపడి సమన్వయంతో పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. వారు చేసిన పారిశధ్య అభివృద్ధికి తోడు తాను కూడా కొన్ని సూచనలు ఇచ్చానని, వాటిని సిబ్బంది పాటించారంటూ కాకినాడ జిల్లా ఆడిట్ అధికారి, శంఖవరం మండలం సంపూర్ణ పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక పరిశీలన అధికారి వై.సురేష్ బాబు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇకపై మండలంలోని అన్ని పంచాయతీల్లోని పారిశుధ్య నిర్వహణ పనులను నేరుగా పరిశీలించేందుకు తరచుగా సందర్శిస్తా నన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం.విజయ్ కుమార్, ఈవోపీఆర్డీ. జయంతి వెంకట శివరామకృష్ణ, శానిటరీ మేస్త్రి గౌతు దొరబాబు, ఎఎన్ఎంలూ, విద్యా సంక్షేమ సహాయకురాలు సత్యయామిని, ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కాలనీ టు ఆదర్శ స్కూల్ విద్యార్థులకు కిట్టు పంపిణీ



కోటనందూరు కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో ఎస్సీ కాలనీ టు ఆదర్శ స్కూల్స్ నందు తుని నియోజక వర్గ శాశన సభ్యులు లిశ్రీమతి యనమల దివ్య లి ఆదేశాల మేరకు విద్యార్థినిలకు స్కూల్ బ్యాగ్స్ ,యూనిఫామ్ ,అంకంరెడ్డి బుల్లిబాబు , శ్రీ రుత్తల శ్రీనివాస్ ,అంకం రెడ్డి గోపి,కొండ్రు కళ్యాణ్ ,నిమ్మది సత్యనారాయణ మరియు గ్రామ పెద్దలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంకారెడ్డి బుల్లి బాబు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఈ స్కూల్ కి మంచి పేరు తేవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పరిమితికి లోబడి వర్జీనియా పొగాకు సాగు



దేవరపల్లి: పొగాకు రైతులు 2024%-%25 పంట కాలంలో పరిమితికి లోబడి మాత్రమే వర్జీనియా పొగాకు సాగు చేయాలని టుబాకో బోర్డు విస్తరణ మేనేజర్ (గుంటూరు) జి.దామోదర్ విజ్ఞప్తి చేశారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని శుక్రవారం సందర్శించిన ఆయన కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాది పంట దెబ్బ తినడంతో జింబాబ్వే, బ్రెజిల్ వంటి దేశాల్లో పొగాకు ఉత్పత్తి తగ్గిందన్నారు. దీంతో మన పొగాకుకు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఏర్పడి, మార్కెట్ రికార్డు స్థాయికి చేరుకుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు వచ్చే ఏడాది అధిక విస్తీర్ణంలో సాగుకు సన్నాహాలు చేస్తున్నారని, ఇది మంచిది కాదని హితవు చెప్పారు. అధిక ధరకు భూములు కౌలుకు తీసుకోవడం, బ్యారన్లు అద్దెకు తీసుకోవడం వంటివి చేస్తున్నారని, వచ్చే ఏడాది కూడా మార్కెట్ ఇదే విధంగా ఉంటుందని ఎవ్వరూ చెప్పలేమని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బోర్డు అనుమతించిన మేరకే పొగాకు ఉత్పత్తి చేయాలని దామోదర్ సూచించారు. అదనపు పొగాకు కొనుగోళ్లపై 5 శాతం అపరాధ రుసుం రద్దు చేయడం ద్వారా రాష్ట్రంలోని రైతులకు సుమారు రూ.111 కోట్ల మేర మేలు జరిగిందన్నారు. రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెంలోని 5 వేలం కేంద్రాల పరిధిలోని 12,772 మంది రైతులకు సుమారు రూ.27 కోట్ల మేర ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. బోర్డులో రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే అపరాధ రుసుం రద్దు వర్తిస్తుందని స్పష్టం చేశారు. పండించిన పొగాకును బయట కాకుండా వేలం కేంద్రాల్లోనే అమ్ముకోవాలని దామోదర్ సూచించారుపొగాకు బోర్డు రాజమహేంద్రవరం రీజినల్ మేనేజర్ జీఎల్కే ప్రసాద్ మాట్లాడుతూ, 2024%-%25 పంట కాలానికి బ్యారన్‌కు 41.25 క్వింటాళ్లు ఉత్పత్తికి పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిందని, దీనికి మించి ఉత్పత్తి చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రీజియన్‌లో 58.25 మిలియన్ల కిలోల పొగాకు ఉత్పత్తికి మాత్రమే అనుమతి ఇచ్చారని తెలిపారు.రాష్ట్రంలోని 16 వేలం కేంద్రాల్లో పొగాకు కొనుగోళ్లు ముమ్మరంగా జరుగుతున్నాయని పొగాకు బోర్డు విస్తరణ మేనేజర్ దామోదర్ విలేకర్లకు తెలిపారు. రాష్ట్రంలో 2023%-%24 పంట కాలానికి 142 మిలియన్ల పొగాకు ఉత్పత్తికి బోర్డు అనుమతి ఇవ్వగా, 205 మిలియన్ల కిలోలు ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ సుమారు రూ.3,500 కోట్ల విలువైన 127.75 మిలియన్ల కిలోల అమ్మకాలు జరిగాయన్నారు. రాష్ట్రంలోని అన్ని వేలం కేంద్రాల్లో కిలో పొగాకు సగటు ధర రూ.278.32 ఉందన్నారు. రాష్ట్రంలో 44 వేల మంది రైతులు పొగాకు పండిస్తున్నట్టు ఆయన చెప్పారు. తూర్పు గోదావరి, ఏలూరు జిల్లాల్లోని ఐదు వేలం కేంద్రాల పరిధిలో 2023%-%24 సంవత్సరానికి 48.50 మిలియన్ల కిలోల ఉత్పత్తికి అనుమతి ఇవ్వగా, ఇప్పటి వరకూ 40 మిలియన్ల కిలోల పొగాకు విక్రయాలు జరిగాయని, ఇంకా దాదాపు 27 మిలియన్ల కిలోలు రైతుల వద్ద అమ్మకానికి ఉందని వివరించారు.

# ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఉండాలి

సామర్లకోట: గ్రామాల్లో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఉండేలా అధికారులు శ్రద్ధ తీసుకోవాలని విస్తరణ శిక్షణ కేంద్రం (ఈటీసీ) ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక ఈటీసీలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని వివిధ శాఖల అధికారులకు సుస్థిర లక్ష్యాలపై శిక్షణ ఇచ్చారు. మూడో బ్యాచ్‌కు రెండో రోజు శిక్షణలో భాగంగా శుక్రవారం నీటి సమృద్ధి గ్రామాల తయారీకి చేపట్టాల్సిన ప్రణాళికను వివరించారు. తాగు, సాగునీటితో పాటు పరిశ్రమలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చే స్తున్న జల్‌జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియో గం చేసుకోవాలని తెలిపారు. ఇందులో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఫ్యాకల్టీలు వి.ప్రసాద్, పి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, చక్రపాణిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి హరి శిక్షణ ఇచ్చారు. 11 జిల్లాల్లోని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులు శిక్షణ పొందారు.

# ప్రజలకు రక్షణ కల్పించడమే ధ్యేయం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ప్రజలందరికీ రక్షణ కల్పించడమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, ఇందుకోసం సమన్వయంతో పని చేయాలని ఎస్పీ డి.నరసింహ కిశోర్ అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శు క్రవారం ఆర్మ్‌డ్, సివిల్, ట్రాఫిక్ పోలీసులు, హోంగార్డులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం ఎటువంటి పరిస్థితులైనా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. వ్యాయామం, యోగాపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారుల సహాయంతో వైద్యం పొందాలన్నారు. అనంతరం సిబ్బంది సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, ఎల్.చెంచిరెడ్డి, డీఎస్పీ రవికుమార్‌ర్, జోనల్ డీఎస్పీలు, ఆర్ఐలు పాల్గొన్నారునల్లజర్ల: జీఓ నంబర్ 117ను రద్దు చేసి ఉన్నత పాఠశాలల్లో సమాంతర మీడియాలు ప్రవేశపెట్టాలని, ప్రాథమిక పాఠశాలల్లో 1%-%5 తరగతులు ఉండేలా చూడాలని యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీపీ జయరాజ్ మండలంలోని వివిధ పాఠశాలలను శుక్రవారం సందర్శించి ఉపాధ్యాయులను కలుసుకున్నారు. ప్రకాశరావుపాలెం హైస్కూలులో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది నుంచి రెండు రకాల పరీక్షలు నిర్వహించడాన్ని యూటీఎఫ్ ఖండిస్తోందన్నారు. కొన్ని



పాఠశాలల్లో సీబీఎస్ఈ, మరికొన్ని పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ నిర్వహిస్తూండటంతో విద్యా వ్యవస్థలో గందరగోళం ఏర్పడిందన్నారు. మండల విద్యా వసరుల కేంద్రంలో సీఆర్‌పీలు, ఎంఎస్ కో ఆర్డినేటర్లు చేయాల్సిన పనులను ఉపాధ్యాయులతో చేయిస్తూ ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పదో తరగతి తప్పిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్చుకొని ఉపాధ్యాయులే పరీక్ష ఫీజు చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని జయరాజ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు మనోహర కుమార్, ఎన్.భవాని, మండల శాఖ అధ్యక్షులు అలీ అహ్మద్, బండి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.


# ఎర్ర కాలువ'పై కేంద్రానికి ప్రతిపాదనలు

' (రాజమహేంద్రవరం): ఎర్ర కాలువ సమస్య పరిష్కారంపై కేంద్రానికి పంపించేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. ఈ అంశంపై ఇరిగేషన్ అధికారులతో తన క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎర్ర కాలువ వరదలతో జిల్లాలోని నల్లజర్ల, నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం తదితర మండలాల్లోని పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, రహదారులు కోతకు గురవుతున్నాయని అన్నారు. ఈ సమస్యకు పూర్తి పరిష్కారం చూపేందుకు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ద్వారా కేంద్రానికి పంపించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని ఏలూరు ఇరిగేషన్ ఎస్ఈ సీహెచ్ దేవప్రకాశరావును ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం కొంగువారిగూడెం వద్ద 4.42 టీఎంసీల సామర్థ్యంలో ఎర్ర కాలువ ప్రాజెక్టు ఉందని తెలిపారు. అధిక వర్షాలు, వరదల సమయంలో 17 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలడంతో నల్లజర్ల, నిడదవోలు, దేవరపల్లి తదితర మండలాల్లోని పొలాలు నీట మునిగి రైతులకు పంట నష్టం జరుగుతోందని వివరించారు.



ఎర్ర కాలువ ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. తాటిపూడి ఎత్తిపోతల పథకంలో అధిక వర్షాలకు గట్లు తెగిపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధులు మంజూరు చేయాలని తాడిపూడి డీఈ, పి.బాలకృష్ణ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ ప్రశాంతి అంగీకారం తెలిపారు. సమావేశంలో ఏలూరు ఇరిగేషన్ డీఈ కె.రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వంపై ఆరోపణలకు.. ఆధారాలు చూపండి




దిల్లీ,: ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, హత్యలు, దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ చెప్పిన లెక్కలకు ఆధారాలు చూపాలని వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డిని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నిర్దేశించారు. రాజ్యసభలో గురువారం బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ... ఏపీ హింసకు కేంద్రంగా మారిందని, అందులో ఎన్డీయే భాగస్వామిగా ఉందన్నారు. అక్కడ హత్యలు, అత్యాచారాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. 490 ప్రభుత్వ, 560 ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారని, 1,050 దాడులు, 300 హత్యాయత్నాలు, 31 రాజకీయ హత్యలు జరిగాయని ఆరోపించారు. అందుకు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆ లెక్కలను ధ్రువీకరించాలని సూచించారురెండేళ్ల క్రితం సభలో సభ్యులు ఇలాంటి ఆరోపణలు చేసినప్పుడు మీరే అభ్యంతరం తెలిపారంటూ విజయసాయిరెడ్డికి గుర్తుచేశారు. పోలవరం గురించి ఆయన ప్రస్తావించినప్పుడు కాంగ్రెస్ సభ్యుడు జైరాం రమేశ్ లేచి.. ఆ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం అమలుచేయాలని విభజన చట్టంలో ఉందని, కానీ ఆ తర్వాత వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు ఆ బాధ్యతను తామే తీసుకున్నాయన్నారు. అందుకు విజయసాయిరెడ్డి స్పందిస్తూ గతంలో రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అప్పగించిందని, అప్పటి సీఎం ఆ ప్రాజెక్టు నుంచి కొంత డబ్బు చేసుకోవడానికి ప్రయత్నించారని ఆరోపించారురాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ దానికి అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆ ఆరోపణలను మీరు ధ్రువీకరించాలని, అందుకు సంబంధించిన సాక్ష్యాల్ని సాయంత్రా నికల్లా సమర్పించాలని, లేదంటే వ్యాఖ్యల్ని ఉపసంహరించు కోవాలని నిర్దేశించారు. అంతకుముందు విజయసాయిరెడ్డి మాట్లా డుతూ... ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు భారీగా కేటాయింపులు చేశారని చెబుతున్నారని, అందులో వాస్తవం లేదన్నారు. అమరావతికి రుణం ఇప్పిస్తామని చెప్పారు తప్పితే బడ్జెట్‌లో పైసా కేటాయించలేదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఎంత ఇస్తారో చెప్పలేదని... ఇది ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అన్న ప్రతిపక్ష నేతలు తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు.

## షా కమిషన్ నివేదికను బహిరంగ పర్చాలని డిమాండు

దిల్లీ, దేశంలో అత్యయికస్థితి విధించిన సమయంలో చోటుచేసుకున్న దురాగతాలపై దర్యాప్తు చేసిన 'షా కమిషన్' నివేదిక అంశం రాజ్యసభలో ప్రస్తావనకు వచ్చింది. దాని ప్రామాణిక కాపీని సభలో ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించాలని రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఆ నివేదికను బహిరంగపరచాలంటూ ఓ భాజపా ఎంపీ లేవనెత్తిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని.. చట్టసభ సభ్యులు, పౌరులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందన్నారుప్రజాస్వామ్యం చీకటి రోజులుగా పేర్కొనే 1975 నాటి 'ఎమర్జెన్సీ' కాలంలో జరిగిన దురాగతాలపై దర్యాప్తు చేసేందుకు భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేసీ షా నేతృత్వంలో దర్యాప్తు కమిషన్ ఏర్పాటైంది. 1977లో ఏర్పాటైన



ఈ కమిషన్.. ఆగస్టు 1978లో నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. అత్యయిక స్థితి సమయంలో చోటుచేసుకున్న పలు దారుణాలను అందులో ప్రస్తావించింది. దానిని మూడు భాగాలుగా ప్రచురించారు. ఈ అంశాన్ని ఝార?ండ్‌కు చెందిన భాజపా ఎంపీ దీపక్ ప్రకాశ్ రాజ్యసభలో లేవనెత్తారు. దర్యాప్తు సమయంలో 100 సమావేశాలు నిర్వహించిన షా కమిషన్.. 48వేల దస్త్రాలను విశ్లేషించిందన్నారు. అయితే, 1980లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆ నివేదికను నాశనం చేసిందని ఆరోపించారు. ఒక కాపీ మాత్రం ఆస్ట్రేలియాలోని నేషనల్ లైబ్రరీలో అందుబాటులో ఉందన్నారు. నాటి వాస్తవాలను ఆ నివేదిక వెల్లడిస్తుందని, అందుకే దానిని బహిరంగ పరచాలని డిమాండు చేశారు. ఈ క్రమంలోనే రాజ్యసభ ఛైర్మన్ ప్రభుత్వానికి

## న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు 5కోట్లకు పైనే: కేంద్రం



దిల్లీ, దేశంలోని అన్ని న్యాయస్థానాల్లో కలిపి 5 కోట్లకు పైనే కేసులు పెండింగులో ఉన్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ వివరాలు పేర్కొన్నారు. గరిష్ఠంగా 1.18 కోట్ల కేసులు ఉత్తర్ ప్రదేశ్‌లోని సబార్డినేట్ కోర్టుల్లోనే ఉండటం గమనార్హం. మొత్తంగా 5కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉండగా.. వీటిలో సుప్రీంకోర్టులో 84,045, వివిధ హైకోర్టుల్లో 60,11,678 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. అత్యధికంగా జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లోనే 4,53,51,913 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కోర్టుల్లో సరిపడా భౌతికపరమైన వనరులు లేకపోవడం, కేసుల్లోని వాస్తవాలు తేలడంలో సంక్లిష్టత, సాక్ష్యాలు, లిటిగేషన్లు.. ఇలా పలు కారణాలతో కోర్టుల్లో కేసులు పెండింగ్ పడుతున్నాయని తెలిపారు.

### కాళేశ్వరం బీఆర్ఎస్‌కు పిక్నిక్
## స్పాట్‌లా మారింది: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: కమీషన్ల కక్కుర్తి, నాసిరకం నిర్మాణం వల్లే మేడిగడ్డ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తోందని.. కాళేశ్వరంపై తెలంగాణ సమాజం నిజాలు తెలుసుకోవాలన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బీఆర్ఎస్ గ్లోబల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. "మొదలుపెట్టినప్పుడు కేసీఆర్ సీఎం.. కుంగిపోయినప్పుడూ ఆయనే సీఎం.. మేడిగడ్డ బ్యారేజ్‌కు ప్రమాదం జరిగితే.. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతుంది. కమీషన్ల కుక్కుర్తి తప్ప ఇది మరొకటి కాదు. పాలమూరు-రంగారెడ్డిపై 31 వేల కోట్లు ఖర్చుపెట్టి.. ఒక్క ఎకరానికి నీరు అందించలేదు. కేసీఆర్ అండ్ కంపెనీ కక్కుర్తి వల్లే ఈ దుస్థితి" అంటూ ఉత్తమ్ ఎండగట్టారు'బీఆర్ఎస్ నేతలు అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారు. ఇరిగేషన్ వ్యవస్థను కేసీఆర్ టీమ్ శాశ్వతంగా దెబ్బకొట్టారు. ప్రాజెక్టు నాసిరకం అని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ తేల్చి చెప్పింది. గత ప్రభుత్వం తప్పిదాల వల్లే మేడిగడ్డ కుంగిపోయిందని కమిటీ స్పష్టం చేసింది. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కట్టొద్దని కమిటీ చెప్పింది. కాళేశ్వరం బీఆర్ఎస్ నేతలకు పిక్నిక్ స్పాట్‌లా మారింది." అని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు'35 వేల ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను రిడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి బీఆర్ఎస్ 94వేల కోట్లు ఖర్చు చేసింది. 90 వేలకు పైగా ఖర్చు చేసినా కాళేశ్వరం పూర్తి కాలేదు.. పూర్తి కావాలంటే 1లక్ష 40 వేల కోట్లకు ఖర్చు అవుతుంది. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు మైంటనేన్స్ కోసం ప్రతి ఏటా 15వేల కోట్లు ఖర్చు అవుతుంది. ప్రాజెక్టు పూర్తి అయితే అన్ని ఖర్చులు కలిపి ప్రతీ ఏటా 25 వేల కోట్లు అవుతుంది. కేసీఆర్ ప్రభుత్వం ఇరిగేషన్ సెక్టార్‌ను సర్వనాశనం చేసింది." అని ఉత్తమ్ మండిపడ్డారుకాళేశ్వరం సర్వనాశనం చేసి మళ్లీ ఇప్పుడు బీఆర్ఎస్ దొంగ నాటకాలు ఆడుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు ముందుకు వెళ్తాం. బ్యారేజీలో నీళ్లు వదలాలి చెప్పింది కాబట్టే మేము గేట్లు ఎత్తి పెట్టాం. మేడిగడ్డ వద్ద నీళ్లు స్టోరేజ్ చేస్తే గోదావరి పరివాక ప్రాంతాలు మునుగుతాయి. కేటీఆర్ కంటే ఎన్‌డీఎస్ఏకు తెలివి ఎక్కువ ఉంది అనుకుంటున్నాం. మీరే నాశనం చేసి.. మళ్ళీ మీరే పంప్‌లను ఆన్ చేస్తా అనడం విడ్డూరం. ఎల్లంపల్లి వద్ద రెండు మూడు రోజుల్లో పంపింగ్ మొదలు పెడతాం. అన్నారం 11 మీటర్ల వద్ద పంపింగ్ స్టార్ట్ చేద్దాం అనుకున్నాం. అన్నారం బ్యారేజి వద్ద 5 మీటర్లకే బుంగలు పడింది." అని ఉత్తమ్ చెప్పారు.

## ఐదేళ్లలో పంచాయతీలకు రూ.7,587.64 కోట్లు

అమరావతి: రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా కేంద్ర ప్రభుత్వం 8,283.92 కోట్లు పంచాయతీలకు విడుదల చేయగా, అందులో రూ.7,587.64 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పంచాయతీల ఖాతాల్లోకి జమ చేసిందని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలిపారు. శాసన సభలో శుక్రవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. 2019%-%20లో 2,336.56 కోట్లు, 2020%-%21లో రూ.1,837.50 కోట్లు, 2021%-%22లో రూ.1,338.52 కోట్లు, 2022%-%23లో రూ.1,378.65 కోట్లు, 2023%-%24లో రూ.1,392.69 కోట్లు విడుదలైందన్నారు.అయితే ఒక్క 2023%-%24 సంవత్సరంలో 696.41 కోట్లు పంచాయతీలకు చేరిందని, ఆ ఏడాది వచ్చిన నిధుల్లో మిగిలిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సి ఉందని తెలిపారు. సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటుపడిందన్నారు. ఇప్పటికీ పారిశుద్ధ్య కార్మికులకు రూ.103 కోట్లు బకాయిలు ఉన్నట్టు చెప్పారు. పంచాయతీల అనుమతి లేకుండా డిస్కంకు కరెంట్ బిల్లుల కింద రూ.2,285 కోట్లు మళ్లించిందన్నారు.2018లో నిర్వహించాల్సిన పంచాయతీ ఎన్నికలను రెండేళ్లు ఆలస్యం చేయడం వల్ల సమస్యలు తిష్టవేసినట్టు తన సమీక్షల్లో తేలిందన్నారు. పంచాయతీ ఖాతాల్లోకి లావాదేవీలు జరిగినప్పటికీ, ఇప్పుడు బ్లీచింగ్ కొనడానికి కూడా డబ్బులు లేవన్నారు. పంచాయతీల్లో నిధుల వినియోగం, మళ్లింపుపై సుదీర్ఘంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.మడ అడవులు ధ్వంసం చేస్తే కఠిన చర్యలుమడ అడవులను విధ్వంసం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మడ అడవుల పరిరక్షణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని రాష్ట్ర అటవీ శాఖ కార్యాలయం అరణ్య భవన్‌లో అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.పొలాల్లోకి, నివాస ప్రాంతాల్లోకి వచ్చే ఏనుగుల గుంపును తిరిగి అడవుల్లోకి పంపించేందుకు అటవీ శాఖ దగ్గర కుంకీ ఏనుగుల కొరత ఉందని అధికారులు తెలిపారు. దీనిపై పవన్ స్పందిస్తూ




కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో కుంకీ ఏనుగుల గురించి తాను స్వయంగా చర్చిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరాము, అటవీ దళాల అధిపతి చిరంజీవి చౌదరి, వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ ఎ.కె.నాయక్, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి శరవణన్ తదితరులు పాల్గొన్నారుఐదేళ్లలో ఒక్క బ్రూవరేజ్‌కు అనుమతివ్వలేదు గత ఐదేళ్లలో రాష్ట్రంలో కొత్తగా ఒక్క బ్రూవరేజ్‌కు కూడా అనుమతి ఇవ్వలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే బొండా ఉమా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మైక్రో బ్రూవరేజ్‌లకు మాత్రమే అనుమతులు ఇచ్చారన్నారు. లైసెన్సుల జారీ, మార్గదర్శకాల అమల్లో ఎటువంటి ఉల్లంఘనలు గుర్తించలేదని చెప్పారు.

## సి.హెచ్ .సి ని సందర్శించిన లోతుగడ్డ..



కొత్తూరు, పాతపట్నం నియోజకవరకొత్తూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నాడు కొత్తూరు మండల వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాద్ రావు సందర్శించారు. సి.హెచ్. సి లో ఉన్నటువంటి పలు సమస్యలు గూర్చి అక్కడ ఉన్న వైద్యాధికారులకు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుప త్రిలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల కోసం ఆరా తీశారు. ఉద్యోగుల సంఖ్య మరియు పనివేళలో వైద్యులు అందుబాటులో ఉండాలని వైద్యులను కోరారు. హాస్పిటల్ లో ఉన్నటువంటి ల్యాబ్, టాయిలెట్స్ ,ఎలక్ట్రికల్ పలు సమస్యల కోసం అడిగి తెలుసుకున్నారు.అలాగే హాస్పిటల్ లో ఏవేవి కొరత ఉన్నాయో తెలిపితే డి.ఎమ్.హెచ్.ఓ బొడ్డేపల్లి మీనాక్షి మరియు డి.సి.హెచ్ దృష్టికి తీసుకెళ్లి మీకు సమకూర్చేలా చేస్తానని, అలాగే ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చిన ఏ ఒక్క రోగికి ఏ ఇబ్బందీ లేకుండా ఏ కొరత లేకుండా చూడాలని అన్నారు.హాస్పిటల్ ల్లో ఉన్న పలు సమస్యల కోసం తమ వంతు కృషి చేస్తామని లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ నాయుడు హాస్పిటల్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగుల పట్ల స్నేహపూర్వకంగా ఉండి వారి ఆరోగ్య సమస్యలు పరిష్కరించాలి అని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగల్ల అప్పన్న, పుచ్చ అప్పారావు , కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకట కృష్ణ, టీడిపి నాయకులు శమ్మాన ఉదయ్ కుమార్ మరియు ఆదినారాయణతో పాటు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### సౌదీ అరేబియాలో
## బాధితుడిని కాపాడిన మంత్రి లోకేశ్



అమరావతి,: సౌదీ అరేబియాలో దుర్భర జీవితం గడుపుతున్న వీరేంద్ర కుమార్‌ను మంత్రి నారా లోకేశ్ కాపాడారు. మంత్రి ఆదేశాలతో ఆయన్ను ఎడారి నుంచి స్వస్థలానికి తీసుకొచ్చే ఏర్పాట్ల బాధ్యతను ఎన్ఆర్ఐ తెదేపా విభాగం తీసుకుంది. నకిలీ ఏజెంట్ చేతిలో మోసపోయి దుర్భర జీవితం గడుపుతున్నానంటూ ఇటీవల వీరేంద్రకుమార్ ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. ఖతర్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని మోసగించి సౌదీలోని ఎడారిలో ఒంటెల మధ్య తనని పడేశారని ఆవేదన వ్యక్తంచేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బతకలేకపోతున్నానని చెప్పారు. వీరేంద్ర వీడియో చూసి స్పందించిన మంత్రి నారా లోకేశ్.. ధైర్యంగా ఉండాలని, స్వస్థలానికి తిరిగి తీసుకొచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈక్రమంలో ప్రస్తుతం బాధితుడిని స్వస్థలమైన కోనసీమ జిల్లాలోని ఇసుకపూడికి తీసుకువస్తున్నారు. వీరేంద్ర శుక్రవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. తనను రక్షించిన మంత్రి లోకేశ్, తెలుగుదేశం ఎన్నారై విభాగానికి వీరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీకి ప్రత్యేకహెూదా తప్ప ఏమీ వద్దు: ఎంపీ విజయసాయిరెడ్డి



,న్యూఢిల్లీ: కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వ మనుగడకు 16 మంది ఎంపీలను అందించిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా తప్ప ఇంకేది అవసరం లేదని వైఎస్ఆర్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం(జులై 26) ఈ విషయమై ఆయన ఎక్స్‌లో ఒక ట్వీట్ చేశారు. 'కేంద్రం ఏర్పాటు చేసే అదనపు రుణాలు, ప్రత్యేక ప్యాకేజీ, మినహాయింపులు ఏవీ వద్దు. ఒక్క ప్రత్యేక హెూదానే కావాలి. కేంద్ర బడ్జెట్ మాకు మాటల గారడిలా ఉంది అని విజయసాయిరెడ్డి విమర్శించారు.

## 'మత్తు' మాటలవి!

అమరావతి: 'చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడే 14 డిస్టిలరీలకు అనుమతులిచ్చారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు, మేం అధికారంలో ఉన్నప్పుడు, ఇప్పుడు ఆ డిస్టిలరీల నుంచే మద్యం సరఫరా అవుతోంది. అయితే మా హయాంలో విషం అయిన మద్యం.. చంద్రబాబు హయాంలో అమృతం అవుతుందా?' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శ్వేతపత్రం పేరుతో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పారని ధ్వజమెత్తారు.2014%-%19 మధ్య లిక్కర్ అమ్మకాల్లో ఏటా 15 శాతం వృద్ధి నమోదైందన్నారు. ఈ లెక్కన 2018%-%19 నాటికి 3.84 కోట్ల కేసుల మద్యం విక్రయించారని చెప్పారు. దీన్ని బట్టి పరిశీలిస్తే 2023%-%24 నాటికి లిక్కర్ విక్రయాలు గణనీయంగా పెరగాల్సి ఉండగా 3.2 కోట్ల కేసుల లిక్కర్ అమ్మకాలు తగ్గాయన్నారు. 2018%-%19లో 2.77 కోట్ల కేసుల బీర్లు అమ్ముడు పోతే, తమ ప్రభుత్వంలో 2023%-%24లో 1.12 కోట్ల కేసులు మాత్రమే విక్రయించామని చెప్పారు. దీన్ని బట్టి కమీషన్లు, లంచాల కోసం అధిక పరిమాణంలో మద్యం విక్రయాలను ఎవరు పెంచారో ప్రజలు గమనించాలని విజప్తి చేశారు.మద్య నియంత్రణ చర్యల్లో భాగంగా షాక్ కొట్టేలా ధరలను పెంచడంతో విక్రయాలు తగ్గినప్పటికీ ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని స్పష్టం చేశారు. నాణ్యత లేని మద్యం సరఫరా చేసి, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీశామని తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో చలామణిలో ఉన్న బ్రాండ్‌లన్నింటికీ 2014%-%19 మధ్య బాబు పాలనలోనే అనుమతులిచ్చారని మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.గవర్నర్ రిజర్వ్, లెఫైర్ నెపోలియన్, ఓక్టోన్ బారెల్ ఏజ్డ్, సెవెన్త్ హెవెన్ బ్లూ వంటి దాదాపు 15 బ్రాండ్ల విస్కీ, బ్రాందీ బ్రాండ్‌లకు 2018 అక్టోబర్ 26న చంద్రబాబు ప్రభుత్వంలో అనుమతి




ఇచ్చారు. ప్రెసిడెంట్ మెడల్, హైదరాబాద్ బ్లూ డీలక్స్ విస్కీకి 2017 నవంబరు 22న అనుముతిచ్చారు. హైవోల్టేజ్, వోల్టేజ్ గోల్డ్, ఎస్ఎన్‌జీ 10000, బ్రిటీష్ ఎంపైర్ సూపర్ స్ట్రాంగ్ ప్రీమియం బీర్, బ్రిటీష్ ఎంపైర్ అల్ట్రా బ్రాండ్ల బీర్లు సైతం చంద్రబాబు ప్రభుత్వ నిర్వాకమే. వాటన్నింటికీ 2017 జూన్ 7న అనుమతి జారీ చేశారు.రాయల్ ప్యాలెస్, న్యూకింగ్, సైన్ అవుట్ బ్రాండ్ల విస్కీ, బ్రాందీకి కూడా 2018 నవంబరు 9న, బిరా 91 పేరుతో మూడు రకాల బీర్ బ్రాండ్లకు కూడా అపద్ధర్మ సీఎంగా చంద్రబాబు 2019 మే 14న అనుమతి ఇచ్చారు. మరో అడుగు ముందుకేసి ఆ మర్నాడే 2019 మే 15న టీఐ మ్యాన్షన్ హౌస్, టీఐ కొరియర్ నెపోలియన్.. బ్రాండ్ల విస్కీ, బ్రాందీకి కూడా క్లియరెన్స్ ఇచ్చారు. రాష్ట్రంలో 20 మద్యం డిస్టిలరీలు ఉంటే. వాటిలో 14 డిస్టిలరీలకు చంద్రబాబు హయాంలోనే అనుమతినిచ్చారు. మిగిలిన 6 డిస్టిలరీలకు అంతకు ముందున్న ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి. మా ప్రభుత్వ హయాంలో ఒక్క డిస్టిలరీకి కూడా అనుమతి ఇవ్వలేదు. అందుకే టీడీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన డిస్టిలరీలు తయారు చేసిన మద్యమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కూడా సరఫరా అయ్యింది. ఈ లెక్కన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కొత్తగా చేసిన అక్రమం ఏముంది? దీనికి చంద్రబాబు సమాధానం చెప్పగలరా? 2014%-%19 మధ్య టీడీపీ హయాంలో బడి, గుడి అన్న తేడా లేకుండా మద్యం సిండికేట్‌లు.. పర్మిట్ రూమ్‌లు, బెల్ట్ దుకాణాలతో మద్యం 24 గంటలూ ఏరులై పారించారు. 4,380 మద్యం దుకాణాలకు అనుమతించి, 43 వేలకు పైగా బెల్ట్‌షాపుల్లో అమ్మకాలు చేపట్టారు. వాటిలో మద్యం గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే 25 శాతం అధిక ధరకు విక్రయించారు.

మాకు, వాళ్లకు మధ్య ఇదీ తేడా..

దశలవారీ మద్య నియంత్రణను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో 4,380 మద్యం దుకాణాలు ఉండగా, వాటిని 2,934కు తగ్గించాం.2019కి ముందు ప్రతి వైన్ షాప్‌కు అనుబంధంగా ఉన్న 4,380 పర్మిట్ రూమ్‌లు రద్దు చేశాం. ఊరూరా విచ్చలవిడిగా కొనసాగిన 43 వేల బెల్ట్‌షాప్‌లకు స్వస్తి పలికాం. కొత్త బార్లకు లైసెన్సులు ఇవ్వలేదు.ప్రైవేటు మద్యం దుకాణ విధానాన్ని రద్దు చేసి.. 2019 అక్టోబరు 1 నుంచి ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగించాం.

మద్యం విక్రయ వేళలు కుదించాం. ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకే మద్యం విక్రయాలు అనుమతించాంఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, మద్యం వినియోగాన్ని నిరుత్సాహ పర్చేందుకు షాక్ కొట్టేలా ధరలు పెంచా అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) ఏర్పాటు చేశాంమద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్ విధానాన్ని ప్రవేశపెట్టింది మా ప్రభుత్వమే. అయినా మాపై పదే పదే దుష్ప్రచారం చేస్తున్నారు.నాణ్యతలేని ఆరోపణలునాణ్యత లేని మద్యం సరఫరాతో, వినియోగదార్ల ఆరోగ్యం దెబ్బతిందంటూ నాణ్యత లేని ఆరోపణలు, దుష్ప్రచారం చేశారు. నాటి మద్యంలో విషపు అవశేషాలు ఉన్నట్లు చెన్నైలోని ఎస్‌జీఎస్ ల్యాబొరేటరీ పేరిట ఓ తప్పుడు నివేదికను టీడీపీ ప్రచారంలోకి తెచ్చింది.

## కోర్కెలు తీర్చే కల్పవల్లి మానసాదేవి అమ్మవారిని దర్శించుకున్న గొండు శంకర్ సతీమణి,



శ్రీకాకుళం.:ఉత్తరాంధ్ర ప్రజల కొంగు బంగారం, కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ మానసాదేవి అని గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ టీడీపీ తెలుగుమహిళా అధ్యక్షురాలు గొండు స్వాతిశంకర్ అన్నారు. చీపురుపల్లిలోని రామలింగేశ్వర గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మానసాదేవి అమ్మవారిని స్వాతి శంకర్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతీ ఒక్కరూ ఆధ్మాతిక చింతన, భక్తి భావంతో మెలగాలని చెప్పారు. పోటీ ప్రపంచంలో ఒత్తిడి కారణంగా ప్రజల్లో దైవ భక్తి తగ్గుతోందని, భక్తితో మెలిగే వారు క్రమశిక్షణతో ఉంటూ తమ పనులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసుకోగలుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు స్వాతిశంకర్‌కు అందజేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో టీఎన్ ఎస్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి గిరిజా శంకర్, గొండు శ్యామ్ తదితరులు ఉన్నారు.

సినీ వాయిస్ CINEMA

# జాన్వీకి చెమటలు పట్టిస్తోన్న యంగ్ టైగం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ వెరీ ట్యాలెంట్ అన్న సంగతి తెలిసిందే. గ్రేట్ పెర్మార్మర్ గా అతడికి మంచి పేరుం ది. అందుకే రాజమౌళి మెచ్చిన నటుడయ్యాడు. అతడు పోషించిన పాత్రలకే అంత పేరు తీసుకొచ్చాయి. అలాగే అంతకు మించి గొప్ప డాన్సర్ గానూ తారక్ కి పేరుంది. ఒళ్లును విల్లులా వొంచి స్టెప్పులే యడంలో అతడి తర్వాతే ఎవరైనా అనడంలో అతిశయోక్తి లేదు. అలాగే ఆన్సెట్స్ లో ఎంతో యాక్టివ్ గా ఉంటాడు. డైరక్టర్ సీన్ చెప్పాడంటే సింగిల్ టేక్ లో పూర్తిచేయగలడు. ఇలా వృత్తి పరంగా తారక్ మంచి పేరుంది. అలాగే భాషలు మాట్లా డటంలోనూ అతడు తోపు అన్నది తెలిసిందే. సౌత్ లో అన్ని రకాల భాషలు మాట్లాడుతాడు. తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం భాషలు అవలీలగా మాట్లాడ గలరు. హిందీ సైతం అనర్గళంగా మాట్లాడుతాడు. ఆ మధ్య ఆర్ ఆర్ఆర్ ప్రమోషన్ లో భాగంగా జపాన్ వెళ్లినప్పుడు ఉన్న సమయంలో ఆభాషని సైతం నేర్చుకునే ప్రయత్నం చేసాడు. స్టేజ్ పై జపనీస్ లాంగ్వేజ్ సైతం కొద్దిగా మాట్లాడాడు. తాజాగా తారక్ ట్యాలెంట్ గురించి అతిలోక సుందరి జాన్వీకపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఇద్దరు జంటగా కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర'లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. 'జూనియర్ ఎన్టీఆర్ ఎనర్జిటిక్ హీరో. ఆయన రాగానే సెట్ లో కళ వస్తుంది.




అందరూ ఉత్సాహంగా ఉంటారు. ఇటీవల జరిగిన షెడ్యూల్ లో మాపై ఓపాట చిత్రీకరించారు. ఆయ నడాన్సు వేగాన్నిచూసి ఆశ్చర్య పోయాను. పొట్టి ఫ్రాకులో మేజర్ బ్యూటీ స్పెషల్ ట్రీట్ ఎన్టీఆర్ ఒక్క సెకెన్ లో ఏదైనా చేయగలరు, నేర్చుకోగలరు. అదే విషయాన్ని నేర్చు కోవడానికి నాకు పది రోజులు సమయం పడుతుంది. ఆయనతో చేయాల్సిన తర్వాత పాట కోసం ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నా. కొరటాల శివ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్ కి కెప్టెన్. ఏ విషయమైనా సున్నితంగా చెబు తారు. ఆయనతో పనిచేయడం చాలా ఈజీగా ఉంది. ఎంత ఎదిగినా ఒదిగే ఉండాలని నా తల్లి

# మరో హిట్ కోసం పెన్ను పట్టిన నాని



నాచురల్ స్టార్ నాని కెరియర్ ఆరంభంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా కూడా కొన్ని సినిమాలకి వర్క్ చేసాడనే సంగతి అందరికి తెలిసిందే. ఆ తరు వాత ఇంద్రగంటి దృష్టిలో పడి అష్టాచెమ్మా సినిమాతో హీరోగా అరంగేట్రం చేశాడు. ఆ తరువాత బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటూ ప్రస్తుతం టాలీ వుడ్ లో టైర్ 2 హీరోలలో అత్యధిక మార్కెట్ వేల్యూ ఉన్న స్టార్ గా మారిపోయాడు. నానితో సినిమా అంటే 50 కోట్ల బడ్జెట్ అయిన నిర్మాతలు పెట్టడానికి రెడీ అయి పోతున్నారు. నానితో మూవీ చేస్తే మినిమమ్ గ్యారెంటీ అనే అభిప్రాయం నిర్మాతలలో ఉంది. నష్టాలు వచ్చే పరిస్థితి ఉండదు. అలాగే నాని కథల ఎంపికలో కూడా చాలా జాగ్రత్తగా ఉంటాడు. ఆడియన్స్ ఎలాంటి అంశాలు ఇష్టపడతారో అవన్నీ తన సినిమాలలో ఉండేలా చూసు కుంటాడు. అందుకే బ్యాక్ టూ బ్యాక్ కమర్షియల్ సక్సెస్ లు అందుకుంటున్నాడు. గత ఏడాది దసరాతో వందకోట్ల క్లబ్ లో నాని చేరిపోయాడు. అలాగే హాయ్ నాన్న కూడా సూపర్ హిట్ అం య్యింది. ఆగష్టు 29న సరిపోదా శనివారం సినిమాతో నాని ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాడు. వివేక్ ఆత్రేయ దర్శ కత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. డివివి దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. పాన్ ఇండియా లెవల్ లోనే మూవీ ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఇదిలా ఉంటే నాచురల్ స్టార్ నాని తనలోని రైటర్ ని ఇప్పుడు బయటకి తీసుకొ చ్చాడంట. నాని హోమ్ బ్యానర్ వాల్ పోస్టర్ సినిమాలో శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్ సిరీస్ చేస్తున్నారు. ఇప్పుడు హిట్ 3లో అర్జున్ సర్కార్ అనే క్యారెక్టర్ లో తానే లీడ్ రోల్ లో నటించబోతున్నాడు.

# 'రాయన్' మూవీ రివ్యూ




నటీనటులు: ధనుష్-సందీప్ కిషన్-ప్రకాష్ రాజ్-ఎస్.జె. సూర్య-కాళిదాస్ జయరాం-అపర్ణ బాలమురళి-దుషారా విజయన్-వరలక్ష్మి శరత్ కుమార్-సెల్వరాఘవన్-శరవణన్ తదితరులు సంగీతం: ఎ.ఆర్.రెహమాన్ ఛాయాగ్రహణం: ఓం ప్రకాష్ నిర్మాత: కళానిధి మారన్ రచన-దర్శకత్వం: ధనుష్ నటుడిగా గొప్ప స్థాయిని అందుకున్న కోలీవుడ్ స్టార్ ధనుష్.. దర్శకుడిగానూ ఇప్పటికే ప్రతిభ చాటుకున్నాడు. 'పవర్ పాండి' అనే సినిమా తీసి మెప్పించాడు. ఇప్పుడతను తనే లీడ్ రోల్ చేస్తూ స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం.. రాయన్. ఈ రోజే తమిళ, తెలుగు భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: రాయన్ (ధనుష్) ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపే వ్యక్తి. చిన్నతనంలోనే అతడి చెల్లెలు, ఇద్దరు తమ్ముళ్లు తల్లిదండ్రులకు దూరమవుతారు. ఉన్న ఊరిని వదిలేసి మరో టౌన్లో వచ్చి స్థిరపడతారు. అతడి పెద్ద తమ్ముడు ముత్తు (సందీప్ కిషన్) పదే పదే గొడవలకు వెళ్తూ సమస్యలు తెచ్చిపెడుతుంటాడు. రాయన్ కు మాత్రం గొడవలంటే అస్సలు నచ్చదు. ఏ పరిస్థితుల్లో అయినా సంయమనం పాటిస్తూ గొడవలకు దూరంగా ఉండాలని తమ్ముళ్లిద్దరినీ వారిస్తూ ఉంటాడు. ఐతే ఒక రోజు సిటీలో పేరున్న గూండాల్లో ఒకడైన దొరై కొడుకు ఓ గొడవలో భాగంగా హత్యకు గురైతే.. ఆ నేరం ముత్తు మీద పడుతుంది. దాని వల్ల రాయన్ కుటుంబానికి ఆపద వస్తుంది. అప్పుడు రాయన్ తన తమ్ముడిని.. కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఏం చేశాడు.. ఈ క్రమంలో తన జీవితం ఎలాంటి మలుపు తిరిగింది.. ఇంతకీ తన గతమేంటి.. అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: దర్శకుడిగా తన తొలి చిత్రం 'పవర్ పాండి'లో ఒక నడివయస్కుడైన వ్యక్తి కథను ఎంతో హృద్యంగా చెప్పి మెప్పించాడు ధనుష్. ఒక స్టార్ హీరో అలాంటి ఫ్యామిలీ టచ్ ఉన్న సున్నితమైన కథతో సినిమా తీసి మెప్పించడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. దర్శకుడిగా తన రెండో ప్రయ త్నంలో అతను రూటు మార్చి ఒక యాక్షన్ కథను ఎంచుకోవడం.. అందులో తనే హీరోగా నటించడంతో అభిమానులు ఎంతో ఊహించుకున్నారు. కానీ ఈసారి కథ కంటే కూడా హీరో ఎలివేషన్ల మీద.. అలాగే టేకింగ్ మీద దృష్టిపెట్టిన ధనుష్.. పూర్తిగా దారి తప్పేశాడు. స్టైలిష్ టేకింగ్ పక్కన పెడితే.. 'రాయన్' ఒక సగటు మాఫియా సినిమా మాత్రమే. ఆరంభంలో కొంచెం ఆసక్తి రేకెత్తించి.. ఆ తర్వాత గాడి తప్పే ఈ చిత్రం.. ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతుంది. హీరో ఒక మామూలు వ్యక్తిలా బతుకుతుంటాడు. అతడికి గొడవలంటే భయం. తన కుటుంబ సభ్యులు గొడవలకు వెళ్తున్నా వారిస్తాడు. అలాంటి వాడు ఒక సిచువేషన్ వచ్చినపుడు ఉగ్ర రూపం దాలుస్తాడు. దీంతో అతడి అసలు నేపథ్యం బయటికి వస్తుంది. సౌత్ ఇండియాలో 'బాషా' దగ్గర్నుంచి మొదలుపెడితే ఈ లైన్లో ఎన్ని సినిమాలు వచ్చాయో లెక్కలేదు. 'రాయన్' కూడా ఇదే స్టయిల్లో సాగే సినిమానే. కాకపోతే 'బాషా' స్క్రీన్ ప్లే మరీ రొటీన్ అయిపోయిన నేపథ్యంలో కొంచెం ఆర్డర్ మార్చాడు ధనుష్. ముందు హీరో గతాన్ని.. తన నేపథ్యాన్ని చూపించి.. ఆ తర్వాత వర్తమానంలోకి వచ్చాడు. ఐతే ఆరంభం కొంచెం ఆసక్తికరంగానే అనిపించినా.. తర్వాత ఒక దశా దిశా లేకుండా సాగే కథనమే ప్రేక్షకులను గందరగోళానికి గురి చేస్తుంది. మరీ ఇల్లాజికల్ గా అనిపించే సీన్లు ప్రేక్షకులకు సినిమా మీద ఇంప్రెషన్ ను అంతకంతకూ తగ్గించేస్తాయి. హీరో తమ్ముడి మీద ఒక హత్యా నేరం పడుతుంది. చనిపోయిన వ్యక్తి తండ్రి పెద్ద డాన్. అతను హీరోకు ఫోన్ చేసి పొద్దునకల్లా నీ తమ్ముడిని తెచ్చి నాకప్పగించు.. లేదంటే నీ కుటుంబం ఉండదు అంటాడు. అంతే ఆ సిటీనే గుప్పెట్లో పెట్టుకుని ఆ డాన్ దగ్గరికి వెళ్లి తన చుట్టూ ఉన్న పదుల మందితో కలిపి అందరినీ ఏసేస్తాడు హీరో. ఈ ఎపిసోడ్లో ధనుష్ టేకింగ్ అదరహో అనిపిస్తుంది. హీరో ఎలివేషన్ కూడా బాగా పండింది. కానీ టేకింగ్ బాగుంటే.. ఎలివేషన్ పండితే సరిపోతుందా? లాజిక్ అనేది కూడా ముఖ్యం కదా? ఇక్కడ హీరోకేమీ బాషా టైపు ఫ్లాష్ బ్యాక్ ఉండదు. అతనేమీ పూర్వాశ్రమంలో డాన్ కూడా కాదు. అలాంటిది కనీసం అవతలి వ్యక్తితో మాట్లాడే ప్రయత్నం కూడా చేయకుండా తన ఇంటికి వెళ్లి అక్కడున్న పదుల సంఖ్యలో రౌడీలతో సహా ఆ డాన్ కుటుంబాన్ని లేపేయడం విడ్డూరంగా అనిపిస్తుంది. ఇంత చేసిన వాడు.. ఎవరికీ దొరక్కుండా తర్వాత మామూలు జీవనం గడపాలని అనుకోవడంలోనూ ఔచిత్యం కనిపించదు. కథలో మలుపు వచ్చే ఈ ఎపిసోడ్ దగ్గర మొదలుపెడితే.. 'రాయన్'లో తర్వాత అన్నీ ఇల్లాజికల్ గానే కనిపిస్తాయి. ఒకదాని తర్వాత ఒకటి యాక్షన్ ఎపిసోడ్లు వస్తుంటాయి. కత్తుల వేట కొనసాగుతూ ఉంటుంది. కానీ ఎక్కడా ఎమోషన్ మాత్రం కనిపించదు. అసలు ఈ గొడవ ఎందుకు మొదలైందో.. ఎవరితో ఎవరికి ఏం గొడవో అర్థం కాదు. కానీ అంతులేని హింసతో తెర రక్తసిక్తమవుతుంది. హీరో తమ్ముళ్లు తనను చంపేంతగా ఎందుకు తిరుగుతారు అనడానికి సరైన రీజనింగే లేదు. కనీసం మాస్ మెచ్చేలా సినిమాలో హడావుడి అయినా ఉంటే ఒక రకం అనుకోవచ్చు.

క్రీడా వాయిస్



# గెలుపే లక్ష్యంగా హర్మన్‌ప్రీత్ సేన

ఆసియా కప్ మహిళల క్రికెట్ చివరి దశకు చేరుకుంది. హ్యాట్రిక్ విజయాలతో సెమీస్‌కు చేరిన హర్మన్‌ప్రీత్ సేన శుక్రవారం బంగ్లా దేశ్‌తో తొలి తలపడనుంది. డిఫెండింగ్ చాంపియన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఏడు సార్లు ఆసియా కప్ గెలుపొందింది. టీమిండియా తొలి మ్యాచ్‌లోనే పాకిస్తాన్‌ను చిత్తుచేసింది. ఆ తర్వాత యుఎఇ, నేపాల్ జట్లపైనా ఘన విజయం సాధించి గ్రూప్-ఎలో అగ్రస్థానంలో నిలిచింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ పటిష్టంగా ఉంది. ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధానాలు విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను బెంబేలెత్తిస్తున్నారు. మిడిలార్డర్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్‌లు ధనాధన్ ఆడుతున్నారు. ఇక బౌలింగ్ విభాగంలోనూ పేసర్ రేణుకా సింగ్, అరుంధతీ రెడ్డి, యువ ఆల్‌రౌండర్ పూజా వస్త్రాకర్‌లు పవర్ ప్లేలోనే వికెట్లు తీసి బ్రేకిస్తున్నారు. ఆతిథ్య శ్రీలంకతో పాకిస్తాన్ జట్టు రెండో సెమీస్‌లో తలపడనుంది.

## క్వార్టర్ ఫైనల్స్‌కు భారత మహిళల ఆర్చరీ జట్టు



పారిస్ ఒలింపిక్స్‌లో భారత మహిళల ఆర్చరీ జట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. అధికారిక ఆరంభోత్సవం కంటే ఒక రోజు ముందుగానే గురువారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో భారత మహిళా ఆర్చర్లు అంకిత భకత్ (11వ స్థానం, 666 పాయింట్లు), భజన్ కౌర్ (22వ స్థానం, 658 పాయింట్లు), దీపిక కుమారి (23వ స్థానం, 658 పాయింట్లు) సత్తా చాటారు. దీంతో టీమ్ ఈవెంట్‌లో భారత్ నాలుగో స్థానం (1983 పాయింట్లు) దక్కించుకుని నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఈ విభాగంలో దక్షిణాకొరియా (2046 పాయింట్లు) అగ్రస్థానంలో నిలిచింది. చైనా (1996 పాయింట్లు), మెక్సికో (1986 పాయింట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. మొదటి నాలుగు స్థానాల్లో ఉన్న జట్లు నేరుగా ఫైనల్స్‌కు చేరుకుంటాయి.

# పతకాల సాధనలో చరిత్ర తిరగరాయాల్సిందే..!



భారత్ 2020 టోక్యో ఒలింపిక్స్‌లో రికార్డు స్థాయిలో 7 పతకాలు సాధించింది. అలాగే 2008లో అభినవ్ బింద్రా తర్వాత 13ఏళ్లకు మరో స్వర్ణాన్ని అందుకుంది. నీరజ్ చోప్రా జావెలిన్ త్రో విభాగంలో భారత్‌కు టోక్యోలో బంగారు పతకాన్ని సంపాదించిపెట్టాడు. ఇక భారత పురుషుల హాకీ జట్టు కాంస్య పతకం సాధించి 41ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించింది. ఈ రెండు విభాగాల్లోనూ ఈసారి పతకాలు దక్కడం ఖాయంగా కనబడు తున్నాయి. ఈసారి షూటింగ్, ఆర్చరీ, హాకీలో భారత్‌కు పతకాలు దక్కడం ఖాయంగా కనబడుతోంది. టోక్యో ఒలింపిక్స్ షెడ్యూల్ ప్రకారం 2020లో జరగాల్సి ఉండగా.. కరోనాతో 2021లో జరి గాయి. కరోనా దృష్ట్యా ప్రారంభోత్సవ వేడుకలతోపాటు క్రీడలను కూడా కొద్దిమంది ప్రేక్షకుల మధ్య మాత్రమే నిర్వహించారు.

అమెరికాకు దీటుగా చైనా..

అమెరికాకు గత ఒలింపిక్స్‌లో కమ్యూనిస్టు చైనా నుంచి గట్టి పోటీ ఎదురైంది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో అమెరికా-చైనా మధ్య అంతరం ఒక్క బంగారు పతకం మాత్రమే. ఆ ఒలింపిక్స్‌లో అమెరికా 39స్వర్ణాలు సాధించగా.. చైనా 38 బంగారు పతకాలతో రెండోస్థానంలో నిలిచింది. 2016 రియో ఒలింపిక్స్‌లో 26స్వర్ణాలు సాధించిన చైనా.. టోక్యో ఒలింపిక్స్‌లో జూలు విదిలించి అదనంగా మరో 12 స్వర్ణాలు కైవసం చేసుకొంది. రియో ఒలింపిక్స్‌లో 46 స్వర్ణ పతకాలను సాధించిన అమెరికా.. టోక్యో ఒలింపిక్స్‌లో 7 స్వర్ణ పతకాలను కోల్పోయింది.

బాక్సింగ్‌లో ఎదురులేని క్యూబా..

11కోట్ల జనాభా కలిగిన క్యూబా.. ఒలింపిక్స్‌లో తన సత్తా చాటుతోంది. భారత్‌లాంటి అనేక పెద్ద దేశాలకన్నా పతకాల పట్టికలో అది మెరుగైన స్థానంలో ఉంటోంది. పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే క్యూబా ఆటగాళ్ల బృందం ఇప్పటికే పారిస్ చేరుకుంది. బాక్సింగ్ విభాగంలో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్న క్యూబా.. ఈసారి 20 పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. టోక్యో ఒలింపిక్స్‌లో 70మంది క్యూబన్ అథ్లెట్ల బృందం పాల్గొని 7స్వర్ణాలతో సహా మొత్తం 15పతకాలు సాధించి టాప్-15లో చోటు సంపాదించుకుంది. ఈ ఒలింపిక్స్‌లో 61మంది అథ్లెట్లతో వెళ్లిన క్యూబా.. టాప్-10లో చోటు సంపాదించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది.

నాకౌట్‌కు భారత ఆర్చరీ జట్లు

పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల, మహిళల ఆర్చరీ జట్లు నాకౌట్‌కు చేరాయి. గురువారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో ధీరజ్, తరుణ్‌దీప్, ప్రవీణ్‌లతో కూడిన పురుషుల జట్టు 2013పాయింట్లతో 3వ స్థానంలో, దీపిక, అంకిత, భజన్ కౌర్‌లతో కూడిన మహిళల జట్టు 1983పాయింట్లతో నాల్గోస్థానంలో నిలిచాయి. పురుషుల జట్టు కొరి యా, ఫ్రాన్స్‌లకంటే వెనుకబడగా.. 29న జరిగే క్వార్టర్స్‌ల టర్కీ, కొల ంబియాలతో తలపడనుంది. సెమీస్‌లో ఫ్రాన్స్‌తో తలపడే అవ కాశముంది. ఇక మహిళల జట్టు 28న ఫ్రాన్స్, నెదర్లాండ్స్‌తో క్వాం ర్టర్స్‌లో తలపడనుంది. గెలిస్తే సెమీస్‌లో కొరియాతో తలప డనుంది.

కొరియా ఆర్చర్ ప్రపంచ రికార్డు

ఒలింపిక్స్ తొలిరోజే ప్రపంచ రికార్డు బద్ధలైంది. ఆర్చరీ ర్యాంకింగ్స్ రౌండ్‌లో దక్షిణ కొరియా యువకెరటం లిమ్ సిహైయన్(21) చరిత్ర సృష్టించింది. మహిళల వ్యక్తిగత ఆర్చరీ విభాగంలో గురువారం జరిగిన పోటీల్లో లిమ్ 694 పాయింట్లు సాధించింది. దాంతో, 2019లో దక్షిణ కొరియాకే చెందిన కాంగ్ చీయంగ్(692 పాయింట్లు) నెలకొల్పిన రికార్డును ఈ టీనేజర్ బద్ధలు కొట్టేసింది. వరల్డ్ నంబర్ 2 అయిన లిమ్ సిహైయన్ ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉంది. హుండారు ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్ 2లో రెండు బంగారు పతకాలు సాధించింది.

ధీరజ్‌కు 4వ స్థానం

ఆర్చరీ పురుషుల వ్యక్తిగత విభాగంలో ధీరజ్ బొమ్మదేవర సత్తా చాటాడు. వ్యక్తిగత విభాగంలో 681పాయింట్లు సాధించి 4వ స్థానంలో నిలిచాడు. మరో ఆర్చర్ తరుణ్ దీప్ రారు ఓవరాల్‌గా 764పాయింట్లతో 14వ స్థానంలో నిలిచాడు. ప్రవీణ్ జాదవ్(658పాయింట్లుక్మి 39వ స్థానంలో నిలిచి నిరాశపరిచాడు.

రొమేనియా లాంగ్ జంపర్‌పై నిషేధం

ఒలింపిక్స్ తొలి రోజే ఒక అథ్లెట్ డోప్ పరీక్షలో పట్టుబడింది. రొమేనియాకు చెందిన లాంగ్ జంపర్ ఫ్లోరెంటినా లస్కో డోప్ టెస్టులో ఫెయిల్ అయింది. దాంతో, గురువారం ప్రపంచ డ్రగ్స్ నిరోధక సంస్థ అధికారులు ఆమెపై నిషేధం విధించారు. ఫ్లోరెంటినా నిషేధిత డైయురెటిక్ అనే మందు తీసుకున్నట్టు గుర్తించారు. 2023 ఏప్రిల్‌లో డైయురెటిక్‌ను వాడా నిషేధిత డ్రగ్స్ జాబితాలో చేర్చింది. ఒలింపిక్స్ విలేజ్‌లోని వాడా అధికారులు ఫ్లోరెంటీనాకు డోపింగ్ టెస్టు చేశారు. ఆమె నుంచి సేకరించిన శాంపిల్ 'ఏ', శాంపిల్ 'బి'లను పరీక్షించగా రెండూ డైయురెటిక్ డ్రగ్‌కు పాజిటివ్ వచ్చాయి. దాంతో, మాదకద్రవ్యాల నిరోధక చట్టం ఉల్లంఘనకు పాల్పడిన ఫ్లొరెంటనాపై వాడా కఠిన చర్యలు తీసుకుంది. విశ్వ క్రీడల్లో పాల్గొనకుండా ఆమెపై వేటు పడింది. ఫ్లొరెంటిన లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ పోటీలకు ఎంపికైంది.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com